


# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 257 | గురువారం 24 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఉత్తరాంధ్రకు తీవ్ర వాయుగుండం ముప్పు.. సీఎం చంద్రబాబు సమీక్ష



# ఉద్యోగులకు డబుల్ బొనాంజా



## కొత్తగా 4 పోలీస్ కమిషనరేట్లు..

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కీలక నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గం

రాష్ట్రానికి రూ.22,171.84 కోట్ల భారీ పెట్టుబడులకు ఆమోదం, 19,739 మందికి ఉపాధి

మచిలీపట్నంలో రూ.8,000 కోట్లతో గోవా షిప్‌యార్డ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరంలో కొత్త పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటు

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు విడతల డీఏల మంజూరుకు ఆమోదముద్ర

2లో

## విజయవాడలో దూండి గణపతి ఉత్సవాలకు హాజరైన మంత్రి నారా లోకేశ్



విజయవాడ దూండి గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్

72 అడుగుల భారీ మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, బుద్దా వెంకన్న

భవానీపురంలో ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి వేడుకలు

## దేశ ఔన్నత్యాన్ని పెంచిన నాయకుడు మోదీ : ఈటల

‘సేవా సంకల్ప్ అభియాన్’లో భాగంగా నాగోల్‌లో మెగా రక్తదాన శిబిరం

ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్న ఈటల రాజేందర్

ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్ష



## రెండు డీఏలకు గ్రీన్ సిగ్నల్ !

- ఉద్యోగులతో సీఎస్ చర్చలు
- రెండు డీఏల విడుదలకు అంగీకారం..
- పీఆర్సీపై త్వరలో నిర్ణయం..
- పెండింగ్ బిల్లులపైనా చర్చలు



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండు డీఏలను విడుదల చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఉద్యోగ జేఏసీ నేతలు జరిపిన చర్చల్లోఁడ పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బిల్లులు, సీపీఎస్ రద్దు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు వెల్లడించారు. ఉద్యోగ సంఘాలు

## ఇది ఎల్ నినో కాదు.. కాంగ్-నినో

### రాష్ట్రంలో కరెంట్ కోతలపై కేటీఆర్



రాష్ట్రంలో కరెంట్ కోతలకు ‘కాంగ్-నినో’ కారణమన్న కేటీఆర్

కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయిందంటూ ప్రభుత్వానికి చురక

సింగరేణి నుంచి 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపణ

జెన్‌కో వద్ద బొగ్గు నిల్వలు లేవని, థర్మల్ ప్లాంట్లు మూసేశారని విమర్శ

రైతులకు 24 గంటల విద్యుత్ హామీని నెరవేర్చాలని డిమాండ్



## బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి..

సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్

## ‘సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం’

‘సర్’ వివాదం నేపథ్యంలో ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

‘ఓటు చోరీ’ రాజ్యాంగంపై దాడి అని వ్యాఖ్య

ఇద్దరు ఈసీల అభ్యంతరాలపై మీడియాలో కథనం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు

10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు కథనం

ఎలాంటి అధికారిక భిన్నాభిప్రాయం లేదని ఈసీ స్పష్టీకరణ

2లో



## విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిపె మంత్రి నారా లోకేశ్ ఫోకస్..

రాష్ట్రవ్యాప్తంగా 963 పాఠశాలల్లో హార్ట్‌ఫుల్ యోగా శిక్షణకు చర్యలు

టెన్త్, ఇంటర్‌లో 90% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలి

పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి 90 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి



విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి, విద్యావ్యవస్థలో మెరుగైన ఫలితాలు సాధించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో యోగా శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల బలోపేతం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్..

## దక్షిణాఫ్రికాలో దారుణం.. పార్టీలో కాల్పులు, 11 మంది మృతి



దక్షిణాఫ్రికాలో దారుణమైన కాల్పుల ఘటన

ఇంట్లో పార్టీ చేసుకుంటుండగా జరిపిన దాడిలో 11 మంది మృతి

మృతుల్లో గర్భిణీ మహిళ కూడా ఉన్నట్టు వెల్లడి

నిందితుల కోసం 72 గంటల ఆపరేషన్ ప్రారంభించిన పోలీసులు

మృతుల్లో కొందరికి నేర చరిత్ర ఉన్నట్టు ప్రాథమిక విచారణలో గుర్తింపు

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత



ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వమే కారణమన్న కవిత

ఐదుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోతే రేవంత్ కు పరామర్శించే సమయం కూడా లేకపోయిందని మండిపాటు

2లో

## తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా.. విమానాశ్రయాల నిర్మాణాలు

ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టులు..

2లో

ఢిల్లీ తెలంగాణ భవన్ డిజైన్లపై సీఎం రేవంత్ సమీక్ష



తెలంగాణ చరిత్ర, సంస్కృతి, శిల్పకళ, వాస్తు సంప్రదాయాలు ప్రతిబింబించేలా రాష్ట్రంలో నిర్మించనున్న కొత్త విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ రూపుదిద్దుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలపై

# ఉద్యోగులకు డబుల్ బొనాంజా,

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయాలు తీసుకుంది. బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కేవలం ఒక్క సమావేశంలోనే ఏకంగా రూ.22,171.84 కోట్ల విలువైన భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా, రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పాన్ని చాటిచెప్పింది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 19,739 మంది యువతకు ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులకు రెండు డీఏలకు ఆమోదం తెలపడంతోటు, రాష్ట్రంలో కొత్తగా 4 పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్ సమావేశానంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

**జగన్ పై మంత్రి ఫైర్** ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి, గత వైసీపీ ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒకవైపు చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తూ, రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తుంటే, మరోవైపు ఐదేళ్ల విఫల నాయకుడు జగన్ రాష్ట్రంలో విధ్వంసం, అలజడి సృష్టించి పెట్టుబడిదారులను భయపెట్టాలని చూస్తున్నారు. గొడ్డలి పార్టీ నాయకుడి చర్యలు అత్యంత శోచనీయం. ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతీర్పును గౌరవించకుండా అసెంబ్లీకి రాకుండా, తన ఇంటినే అసెంబ్లీగా మార్చుకుని, సొంత పత్రిక ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి రాజకీయ పరిస్థితి దేశంలో మరే రాష్ట్రంలోనూ ఉండదు" అని పార్థసారథి తీవ్రంగా ధ్వజమెత్తారు. డీఎస్సీ నియామకాల విషయంలో కూడా చిన్న సమస్యలను పట్టుకుని యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళ్లి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు.

**కృష్ణా జిల్లాకు వరం.. మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డ్** కేబినెట్ నిర్ణయాల్లో అత్యంత కీలకమైనది కృష్ణా జిల్లాకు దక్కిన భారీ వరం. రక్షణ రంగంలో ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థ అయిన గోవా షిప్‌యార్డ్, మచిలీపట్నంలో తమ నౌకా నిర్మాణ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.8,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ప్రభుత్వం ఈ సంస్థకు 400 ఎకరాల భూమిని, 1.7 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని కేటాయించింది. ఇప్పటికే రూ.30,000 కోట్ల ఆర్డర్లతో ఉన్న ఈ సంస్థ వెంటనే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని, దీనివల్ల ఒకవైపు పోర్టు, మరోవైపు షిప్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లతో కృష్ణా జిల్లా స్వరూపమే మారిపోతుందని మంత్రి పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కృషి చేసిన సీఎం చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**పారిశ్రామిక, శాంతిభద్రతలపై కీలక నిర్ణయాలు** పరిశ్రమలకు పెద్దపీట: ఎలక్ట్రానిక్స్ రంగంలో అగ్రగామి సంస్థ 'డిక్సన్', గత ప్రభుత్వ హయాంలో ఎంఓయూ చేసుకుని వెనక్కి వెళ్లిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో మళ్లీ ముందుకు వచ్చిందని మంత్రి తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ రంగంలో రాష్ట్రాన్ని హబ్‌గా మార్చే 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు ప్రభుత్వం వసతులు కల్పించనుంది. కొత్త పోలీస్ కమిషనరేట్లు: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మారుతున్న నేరాల స్వరూపాన్ని ఎదుర్కొనేందుకు తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరం కేంద్రాలుగా నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఐజీ/డీఐజీ స్థాయి అధికారి కమిషనర్‌గా వ్యవహరిస్తారు. దీంతోపాటు సైబర్, సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో 20 మందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నారు. ఉద్యోగులకు డబుల్ బొనాంజా: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం చంద్రబాబు తీపికబురు అందించారు. వారికి 1.7.2024 నుంచి 2.73%, 1.1.2025 నుంచి 1.82% చొప్పున రెండు విడతల కరవు భత్యం (డీఏ) మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**అమరావతి పునరుజ్జీవం.. రైతులకు న్యాయం** అసెంబ్లీకి రూ.661 కోట్లు: అమరావతిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో, తెలుగు ప్రజలు గర్వపడేలా శాసనసభ భవనం నిర్మించేందుకు రూ.661 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. రాజధానిలోని గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కోసం మరో రూ.1,543.98 కోట్లను కేటాయించారు. చిన్న రైతులకు భరోసా: భూ సమీకరణ పథకం కింద ఎకరం కంటే తక్కువ భూమి ఇచ్చిన రైతులకు కూడా ఎకరాకు వర్తించే విధంగా వార్షిక కౌలు (యాన్యుటీ) చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది రాజధాని రైతులకు ఎప్పని ఊరటనిచ్చే నిర్ణయం.

**ఇతర ముఖ్యమైన నిర్ణయాలు** మద్యం పాలసీ: మద్యం దుకాణాల లైసెన్సులను పునరుద్ధరిస్తూ, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. తొలిసారి ఉల్లంఘిస్తే రూ.10 లక్షల జరిమానా, రెండోసారి లైసెన్స్ రద్దు చేయాలని నిర్ణయించారు. షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ: మూతపడిన సహకార చక్కెర కర్మాగారాల (చోడవరం, గోవాడ మొదలైనవి) సమస్యల పరిష్కారానికి, రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం రుణం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. సామాజిక మీడియా పాలసీ: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు 'సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పాలసీ'కి ఆమోదం తెలిపారు. ఫాలోవర్ల సంఖ్య ఆధారంగా వారికి పారితోషికం చెల్లిస్తారు. న్యాయాధికారుల పదవీ విరమణ: న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ఆర్డినెన్స్ ముసాయిదాకు ఆమోదం తెలిపారు. భూ కేటాయింపులు: సాగర్మాల ప్రాజెక్టుల కింద భూసేకరణకు ఏపీఐఐసీకి రూ.2,500 కోట్ల టర్మ్ లోన్ వినియోగానికి, విజయనగరంలో మిల్లెట్ల ప్రాసెసింగ్ యూనిట్ కోసం డీఆర్‌డీఏకు ఉచితంగా భూమి కేటాయింపు వంటి అనేక నిర్ణయాలు తీసుకున్నారు. సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్లు: వార్డు సచివాలయాల్లోని పలు కేటగిరీల ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు కల్పించేందుకు, ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తంమీద, ఈ కేబినెట్ సమావేశం ద్వారా కూటమి ప్రభుత్వం ఒకవైపు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే, మరోవైపు ఉద్యోగ, రైత, ప్రజా సంక్షేమానికి, పరిపాలన సంస్కరణలకు కట్టుబడి ఉన్నామని స్పష్టమైన సందేశాన్ని పంపింది.

## విజయవాడలో దూండి గణపతి ఉత్సవాలకు హాజరైన మంత్రి నారా లోకేశ్

విజయవాడ నగరంలోని భవానీపురంలో దూండి గణేశ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 72 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి లోకేశ్‌తో పాటు ఈ పూజా కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ బుద్దా వెంకన్న, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ తదితరులు పాల్గొన్నారు. దూండి గణేశ్ సేవా సమితి వ్యవస్థాపకులు దూండి రాకేశ్, ఇతర ప్రతినిధులు మంత్రికి స్వాగతం పలికి, స్వామివారి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రతి ఏటా విజయవాడలో దూండి గణపతి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. భారీ విగ్రహం, వైవిధ్యభరితమైన అలంకరణతో ఈ మండపం భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ ఏడాది కూడా పర్యావరణ హితంగా 72 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు

## విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిపై మంత్రి నారా లోకేశ్ ఫోకస్.

పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో మానసిక ఆరోగ్య పరిరక్షణకు మిషన్ మోడ్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. దీనికోసం అవగాహన, సంస్థాగత మద్దతు, మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం 'కేర్ ఏపీ' అనే టూల్‌ను సిద్ధం చేశామని, పైలట్ ప్రాజెక్టు కూడా పూర్తయిందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా 963 ప్రభుత్వ పాఠశాలల్లో 4.47 లక్షల మంది విద్యార్థులకు 'హార్ట్‌ఫుల్ యోగా' శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనం సంస్థ ద్వారా 2,000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించనున్నామని, ఈ ఏడాది హైబ్రిడ్ పద్ధతిలో, వచ్చే ఏడాది నుంచి పూర్తిస్థాయిలో యోగా తరగతులు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. పాఠశాల విద్యలో సంస్కరణల దశ ముగిసిందని, ఇకపై అధికారులంతా ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని లోకేశ్ స్పష్టం చేశారు. టెన్త్, ఇంటర్మీడియట్‌లో 90 శాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న అధికారులను, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. బోధనలో వెనుకబడిన ఉపాధ్యాయులకు మెంటార్ టీచర్లతో శిక్షణ తప్పనిసరి చేయాలన్నారు. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకుల హాజరుశాతం పెంచేందుకు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఫీ=హా) అమలు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమైన 'అక్షర ఆంధ్ర' ద్వారా వచ్చే ఏడాది చివరికల్లా నూరు శాతం అక్షరాస్యత సాధించాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షించిన మంత్రి, పీఎం సేతు పథకం కింద పారిశ్రామికవేత్తల సహకారంతో తొలి విడతగా 10 పారిశ్రామిక అనుసంధానిత ఐటీఐ క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. స్టీల్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఆక్వా, ఫార్మా రంగాల సంస్థలతో సంప్రదించి 90 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. గత రెండేళ్లలో జాబ్ మేళాల ద్వారా 1.72 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని, మొత్తం 5.43 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చామని అధికారులు వివరించారు. ఇకపై జాబ్ మేళాల నిర్వహణలో శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని మంత్రి లోకేశ్ సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా.. విమానాశ్రయాల నిర్మాణాలు

సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు సూచనలు చేశారు.

**తెలంగాణ వారసత్వం ఉట్టిపడేలా డిజైన్లు** కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నిలిచిన కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి ఆలయాల శిల్ప, వాస్తు కళను అధ్యయనం చేసి, వాటి ప్రత్యేకతలు కొత్త నిర్మాణాల్లో ప్రతిబింబించేలా డిజైన్లను రూపొందించాలని సీఎం సూచించారు. తెలంగాణ సంప్రదాయ శిల్పకళ, నిర్మాణ శైలికి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. **విమానాశ్రయాల చుట్టూ రహదారులపై ప్రత్యేక దృష్టి** ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులను అభివృద్ధి చేసి, వాటిని సమీపంలోని జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండాలని సూచించారు. **శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి** విద్యుత్, ఆర్అండ్‌బీ, తాగునీటి సరఫరా, నీటిపారుదల, బీఎస్ఎన్ఎల్ తదితర విభాగాలు విడివిడిగా పనులు చేపడితే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన పనులను ఏకకాలంలో చేపట్టాలని సూచించారు. **భవిష్యత్ అవసరాలకూ తగ్గట్టుగా ప్రణాళిక** ప్రస్తుతం ఉన్న అవసరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా.. భవిష్యత్‌లో పెరిగే అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. విమానాశ్రయాల అభివృద్ధితో పాటు అనుబంధ మౌలిక వసతులకూ తగిన ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. **వాగుల మళ్లింపునకు చెరువులు** విమానాశ్రయాల నిర్మాణ ప్రాంతాల్లో వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సిన పరిస్థితి ఉంటే.. విమానాశ్రయ ప్రాంగణంలో లేదా సమీపంలో చెరువులు నిర్మించి, నీటి ప్రవాహాలను సురక్షితంగా మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. **విమానాశ్రయాల అభివృద్ధికి సమగ్ర మౌలిక వసతులు** విమానాశ్రయాల నిర్మాణంతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, తాగునీటి పైపులైన్లు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, నీటి ప్రవాహాల మళ్లింపు వంటి అనుబంధ పనులను కూడా సమన్వయంతో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. **సమీక్షలో పాల్గొన్నవారు** సమీక్ష సమావేశంలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు వేమ్ నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు, ఢిల్లీ తెలంగాణ భవన్ కేవలం మౌలిక వసతుల ప్రాజెక్టులుగా కాకుండా తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళా వైభవాన్ని ప్రతిబింబించే నిర్మాణాలుగా తీర్చిదిద్దాలన్నది సమీక్షలో సీఎం ప్రధానంగా సూచించారు. ముఖ్యంగా వరంగల్ విమానాశ్రయ డిజైన్‌లో కాకతీయ వారసత్వాన్ని ప్రతిబింబించే అంశాలను పొందుపరచాలన్న దిశగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంతో చర్చలు జరిపినట్లు అధికారిక సమాచారం కూడా వెల్లడిస్తోంది.

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో చోటుచేసుకున్న ఏసీ పేలుడు ఘోర ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఈ ఘటనలో ఐదుగురు పసికందులు మరణించడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను నేడు ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదుగురు గిరిజన, మైనార్టీ పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతే కనీసం వచ్చి పరామర్శించే సమయం కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘెరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

## బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి..

**పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు జరపాలని మమత డిమాండ్**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని మమత వ్యాఖ్య**

**దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని మమత ప్రకటన**

**30 లక్షల ఓటర్ల పేర్లు తొలగించారని అభిషేక్ ఆరోపణ**

**ఇద్దరు ఈసీలు 'సర్'పై అభ్యంతరాలు తెలిపినట్లు వార్తల నేపథ్యంలో వ్యాఖ్యలు**

పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) వివాదం మరోసారి ముదురుతోంది. 'సర్' సహా ఓటర్ల తొలగింపు, చేర్పు వంటి కీలక నిర్ణయాలపై ఎన్నికల సంఘం కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారన్న వార్తలు దీనికి ఆజ్యం పోశాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఉన్నంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి భాగస్వామ్యాలతో చర్చించామన్నారు. త్వరలో సమావేశం అవుతామని తెలిపారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపించారు. హర్యానా, బీహార్‌లోనూ ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను ఖండించింది. 'సర్' సహా అన్ని కీలక నిర్ణయాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. అధికారులు చర్చల సమయంలో వివిధ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని తెలిపింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.

## 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం'

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం అధికారులు చేస్తున్నది తప్పని వ్యాఖ్యానిస్తూ.. 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం' అంటూ హెచ్చరించారు. 'ఓటు చోరీ' భారత ప్రజల పట్ల నేరమని, రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడమేనని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఓ వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. "ఎన్నికల సంఘానికి, ఎన్నికల అధికారులకు స్పష్టంగా చెబుతున్నా.. మీరు చేస్తున్నది తప్పు. ఇది దేశద్రోహం. సమయం వస్తుంది. మిమ్మల్ని పట్టుకుంటాం. తప్పించుకోలేరు" అని అందులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు కారణమైన వివాదం ఓ పత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనంతో మొదలైంది. పది నెలల వ్యవధిలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. కొత్త ఓటర్ల చేర్పు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలు అందులో ఉన్నట్లు తెలిపింది. అయితే ఈ కథనాన్ని ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై అభిప్రాయాలు, సూచనలు మాత్రమే చేశారని.. అధికారికంగా ఎలాంటి భిన్నాభిప్రాయం నమోదు కాలేదని ఈసీ వర్గాలు తెలిపాయి. 'సర్' సహా అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు స్పష్టం చేశాయి. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పార్లమెంటరీ కమిటీ సమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు.

## వందే భారత్ రైల్లో మంటలు, పొగ.. విజయవాడ వద్ద నిలిపివేత

నర్సాపూర్ నుంచి చెన్నై వెళుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. విజయవాడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది.

## దక్షిణాఫ్రికాలో దారుణం.. పార్టీలో కాల్పులు, 11 మంది మృతి

దక్షిణాఫ్రికాలో ఘోర కాల్పుల ఘటన చోటుచేసుకుంది. క్వాజులు-నాటల్ ప్రావిన్స్‌లోని క్వామాఖుతా పట్టణంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీసులు బుధవారం వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, మంగళవారం రాత్రి పట్టణంలోని జికో ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. ఒక ఇంట్లో 13 మంది పురుషులు, ఓ గర్భిణీ పార్టీ చేసుకుంటుండగా, ముగ్గురు సాయుధ దుండగులు ఒక్కసారిగా లోపలికి ప్రవేశించారు. వారు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో గర్భిణీ సహా 10 మంది అక్కడికక్కడే మరణించారు. గాయపడిన నలుగురిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 11కి చేరింది. ఈ ఘటనపై సౌత్ ఆఫ్రికన్ పోలీస్ సర్వీస్ యాక్టింగ్ నేషనల్ కమిషనర్ పులెంగ్ డింపేన్ తీవ్రంగా స్పందించారు. నిందితులను పట్టుకునేందుకు 72 గంటల ప్రత్యేక ఆపరేషన్‌కు ఆదేశించారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమీకరించి, ఈ అమానుషానికి పాల్పడిన వారిని త్వరితగతిన పట్టుకుని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రాథమిక దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతుల్లో కొందరికి నేరచరిత్ర ఉన్నట్లు, వారు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు పోలీసు క్రైమ్ ఇంటెలిజెన్స్ విభాగం రికార్డులను బట్టి తెలుస్తోంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఆ వివరాలను వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించారు. కాల్పులకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని వారు పేర్కొన్నారు. కాగా, ఇదే ప్రావిన్స్‌లోని దర్బన్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన మరో కాల్పుల ఘటనలో ఇద్దరు మరణించారు.


## ఉత్తరాంధ్రకు తీవ్ర వాయుగుండం ముప్పు.. సీఎం చంద్రబాబు సమీక్ష

**శ్రీకాకుళం-కవిటి మధ్య తీరం దాటనున్న వాయుగుండం**

**ఉత్తరాంధ్ర జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాల సూచన**

**గంటకు 85 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం**

**యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**




బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం రాష్ట్రం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఈ తీవ్ర వాయుగుండం శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళంకవిటి మధ్య తీరం దాటే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది తీరం దాటే సమయంలో గంటకు 85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పోలవరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అలాగే పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, జిల్లా కలెక్టర్లు, అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



# ఓర్వకల్లు మండలంలో ఘనంగా శ్రీ యాగంటయ్య స్వాముల వారి 321వ ఆరాధన మహోత్సవం



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూల్ సిటీ నందిపత్రిక** ఓర్వకల్లు మండలం, యన్. కొంతలపాడు, గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ అంభాసహిత యాగంటయ్య స్వాముల వారి మఠంలో స్వామి వారి 321 వ ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.

**స్వామి వారి చరిత్ర:** కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం కొడితికుంట కిష్టాపురం గ్రామంలో కబ్జారపు శాంతమ్మ - కబ్జారపు గురులింగయ్య ఆచారి పుణ్య దంపతులకు జన్మించిన మహనీయులు శ్రీశ్రీశ్రీ సద్గురు యాగంటయ్య ఆచారి స్వామి. చరిత్ర ప్రకారం స్వామి వారు సుమారు 1620 లో జననం, 1705 లో జీవసమాధి చెందారు. విశ్వబ్రాహ్మణ వంశంలో జన్మించి బాల్యం నుండే భక్తి, జ్ఞాన, వైరాగ్యములతో ప్రజలను చైతన్యవంతులను చేశారు. వీరి నోటి నుండి వెలువడిన వాక్కులు తప్పకుండా జరిగేవని భక్తుల నమ్మకం. శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారివలె దేశసంచారం చేస్తూ స్వామి వారు ఎన్నో మహిమలు చూపారు - గడ్డివాములను మంటలుగా మండించుట, మంటలను ఆర్పివేయుట, 12 తులముల కరిగించిన బంగారమును త్రాగుట, సున్నమును అన్నముగా, కప్పలను అప్పడాలుగా మార్చుట, గ్రామ రెడ్డికి సంతాన ప్రాప్తి కలిగించుట వంటి అనేక మహిమలు ప్రసిద్ధి. స్వాముల వారు తన విగ్రహాన్ని తానే స్వయంగా తయారు చేసుకున్నారు. యన్. కొంతలపాడు గ్రామం వెలుపల మూడు నదులు, మూడు గ్రామాల పొలిమేరలు కలిసిన చోట, స్మశాన వాటికకు ఎదురుగా ఉన్న స్థలమును ఎన్నుకొని స్వామి వారు జీవసమాధి చెందారు. అప్పటి నుండి నేటి వరకు కొడితికుంట వంశీకులైన నాగప్పచారి, వీరయ్యాచారి, అన్నయ్యాచారి, పెద్ద యాగంటయ్యాచారి, చిన్న యాగంటయ్యాచారి, శంకరయ్యాచారి, ఆదిబ్రహ్మయ్యాచారి మరియు ప్రస్తుతం జలంధర్ ఆచారి భక్తుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ ద్వాదశి రోజున ఆరాధన మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణ భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కడపలో ఉచిత ఆయుర్వేద విద్యా శిబిరం ప్రారంభించిన టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి..



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 23, కడప జిల్లా.** కడప నగరంలోని అమీన్ పీర్ దర్గా ఎదురు సందులో అమీన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన భారీ ఉజితా ఆయుర్వేద వైద్య శిబిరంలో టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కడప శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ రెడ్డప్ప మాధవి మరియు టిడిపి జోన్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కడప శాసనసభ్యురాలు ప్రభుత్వ వైప్ మాధవి మరియు టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి వారి ఆదేశాల మేరకు, కడప నగర అధ్యక్షులు లైన్ పి. మన్సూర్ అలీ ఖాన్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. 30 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన నిష్ణాతులైన ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులచే ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి. అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ఇలాంటి ఉచిత సేవా కార్యక్రమాలను చేపట్టడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సాంప్రదాయ ఆయుర్వేద వైద్యము ద్వారా దీర్ఘకాలిక సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, సేవ దృక్పథంతో శిబిరాన్ని ఏర్పాటు చేసిన మన్సూర్ అలీ ఖాన్, వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వైద్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో స్పాట్ బృందం తనిఖీ




**కర్నూల్ సిటీ నందిపత్రిక**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈరోజు యన్సీడీసీ ఆధ్వర్యంలోని స్టేట్ పబ్లిక్ హెల్త్ అబ్సర్వర్ టీం (స్పాట్ ) పర్యటనలో భాగంగా తనిఖీ నిర్వహించారు. స్పాట్ కన్సల్టెంట్ డా. శృతి ఆసుపత్రిని సందర్శించి ప్రజారోగ్య కార్యక్రమాల అమలు, వ్యాధుల నిఘా వ్యవస్థలు, ఆసుపత్రి స్థాయి సన్నద్ధతకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని కుక్క కాటుకు సంబంధించిన ఐ.డి ఓపీ విభాగాన్ని (అనిమల్ బైట్ క్లినిక్ ) ను సందర్శించారు. అలాగే ఇతర విభాగాలను కూడా సందర్శించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజారోగ్య కార్యక్రమాల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి అధికారులు డా. శృతి కి అవసరమైన సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో స్పాట్ బృందం తో జిల్లా సర్వైలెన్స్ అధికారి విశ్వేశ్వర్ రెడ్డి ఎపిడెమాలజిస్ట్ డా వేణు గోపాల్ అసోసియట్ ప్రొఫెసర్ డా బ్లెస్సి ఏ ఆర్ ఎం ఓ డా సునీల్ ప్రశాంత్ మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# చీకటి గోపి లాకప్ డెత్ పై న్యాయ విచారణ చేపట్టాలి.

**-లాకప్ డెత్ కు కారణమైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**-చీకటి గోపి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి.**

**పత్తికొండ ఆర్డిఓ ఓబులేసుకు వినతిపత్రం సమర్పిస్తున్న-ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు**



**కర్నూల్ సిటీ నందిపత్రిక** గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ దళిత యువకుడు చీకటి గోపి(30) లాకప్ డెత్ కు కారణమైన తాడికొండ పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రామకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బురుజుల పులికొండ డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఆర్డీవో ఓబులేసు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగతనం నెపంతో పోలీసులు చిత్రహింసలకు గురి చేయడంతో చీకటి గోపి మరణించాడని, కానీ పోలీసులు సాధారణ మరణం క్రింద చిత్రీకరించడం అత్యంత కిరాతకమైన చర్యని అన్నారు. చీకటి గోపి మరణానికి కారకులైన పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితుల మరణాలు ఇప్పటికీ 25 మంది హత్యకు గురైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పోలీసు లాకప్ లో మృతి చెందిన చీకటి గోపి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చీకటి గోపి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఐదు ఎకరాల వ్యవసాయ భూమి మంజూరు చేసి ఆదుకోవాలని పేర్కొన్నారు. దళితులపై ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా రాష్ట్ర హోం శాఖ అధికారులు పటిష్టమైన ఆదేశాలు ఇవ్వాలని తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్సీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మహాదేవ్, జిల్లా కో కన్వీనర్లు నరసింహులు, ఈశ్వర్, ప్రసాద్ ఉచ్చురప్ప తిక్కయ్య, దేవనబండ లక్ష్మన్న, పత్తికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో సేవా స్ఫూర్తి చాటిన వెదురూరు



**కడప నంది పత్రిక ప్రతినిధి । సెప్టెంబర్ 23** చాపాడు మండలం: వెదురూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సంకల్ప సేవా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని వైద్య శిబిరంతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జమ్మలమడుగు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గీతా రెడ్డి, చాపాడు మండల బీజేపీ అధ్యక్షుడు లోమడ సుబ్బరామిరెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 10 మంది రక్తదానం చేశారు. వారికి ఆపిల్ పండ్లు, జ్యూస్ బాటిళ్లు అందించి అభినందించారు. ప్రొద్దుటూరు నుంచి వచ్చిన రక్తదాన శిబిరం బృందం రక్తాన్ని సేకరించింది. కార్యక్రమంలో యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించి ప్రత్యేక యోగా సెషన్ నిర్వహించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. డిప్యూటీ హెచ్ఈఓలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆశా కార్యకర్తలు, బీజేపీ నాయకులు, ఆరోగ్య, అంగన్వాడీ సిబ్బంది, రక్తదాతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సంకల్ప సేవా అభియాన్ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు కొనసాగుతాయని నక్కలదిన్నె పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పి. ఓబులేసు తెలిపారు.

# మైనార్టీల స్మశానం కాంపౌండ్ వాల్ ఏర్పాటు గురించి పట్టించుకోరా

## స్మశానంలో పందుల స్వైరవిహారం



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 24:** బండి ఆత్మకూరులో మైనార్టీలకు చెందిన స్మశానానికి సంబంధించి న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గ్రహణం పట్టుకుంది. రెండు దశాబ్దాల కాలం నుండి స్మశానానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో మైనార్టీ సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్మశానానికి కాంపౌండ్ వాల్ నిర్మించాలని మైనార్టీ సోదరులు చేస్తున్న విజ్ఞప్తులు గాలిలో కలిసిపోతున్నాయి. ఎన్నోమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ఈ విషయంలో మైనార్టీ ప్రజా ప్రతినిధులు చొరవచూప కపోవడం విచారించదగ్గ విషయం. ఏ పార్టీలు అధికారంలో ఉన్న ఆ పార్టీ నాయకులకు ఈ ఎండకా గొడుగు పడుతూ మైనార్టీ నాయకులు కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారు. స్మశానానికి సంబంధించిన కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మశానానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గాను నిధులు మంజూరయ్యాయి. ఈ విషయంలో మైనార్టీ నాయకులు ఎవరూ చొరవ చూపకపోవడంతో ఆ నిధులు కాస్త వెలుగోడు మండలానికి మళ్లి పోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పైబడుతున్నప్పటికీ కాంపౌండ్ వాల్ నిర్మాణంలో మాత్రం వారు కూడా దృష్టి సారించలేదు. ఉన్న స్మశానం కాస్త పాడిపడిపోవడంతో మైనార్టీ యువకులు కొందరు ఈ విషయంలో చొరవ చూపారు. ఆరు నెలల క్రితం గ్రామంలో మైనార్టీ కుటుంబాల నుండి విరాళాలు వసూలు చేసి, స్మశాన స్థలాన్ని చదును చేసే కార్యక్రమానికి పూనుకున్నారు. స్మశానానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పందులకు ఆవాసంగా మారింది. ప్రహరీ గోడ లేని కారణంగా పందులు గుంపులు గుంపులుగా చేరి స్మశానంలో స్వైర విహారం చేస్తున్నాయి. ఎవరైనా వ్యక్తులు చనిపోయినప్పుడు అంత్యక్రియలు చేసే సమయంలో మైనార్టీ సోదరులు ఇబ్బందులు పడుతున్నారు. స్మశానం చుట్టూ ముళ్ళ పదవులు చెత్తాచెదారం పేరుకొనిపోయి దుర్గంధ భరితంగా మారింది. పందులు నిత్యం సంచరిస్తూ , స్మశానంలోనే మలవిసర్జన చేస్తూ ఉండటంతో స్మశాన స్థలం దుర్ఘంద భరితంగా మారింది. సమాధులను సైతం పందులు ధ్వంసం చేస్తూ ఉండటం వల్ల, పవిత్రంగా ఉండాల్సిన సమాధులు శిథిలమైపోతున్నాయి. స్మశానంలో నిత్యం పందులు తిరగడం లాంటి దృశ్యాలు మైనార్టీల సంస్కారానికి మచ్చగా మారుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ విషయంలో చొరవ చూపి మైనార్టీల స్మశానానికి కాంపౌండ్ నిర్మాణానికి గాను అవసరమైన నిధులను మంజూరు చేయించి స్మశానం పవిత్రతను కాపాడాలని మైనార్టీ సోదరులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్మశానంలో తిరుగుతున్న పందులను వెంటనే ఈ ప్రాంతం నుండి తరలించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.



## శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ నందు వినూత్నంగా జంగిల్ సఫారీ ప్రోగ్రాం





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 23 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం బాబా నగర్ శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో కిండర్ గార్డెన్ చిన్నారులచే జంగిల్ సఫారీ కార్యక్రమాన్ని వినూత్నంగా ఆకర్షణీయంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో కృత్రిమ అడవిని సృష్టించి, అందులో సింహము, పులి, ఏనుగు, జీబ్రా, కోతి ,అడవి దున్నలు, నక్కలు వంటి వేషధారణతో చిన్నారులు అందర్నీ ఆకట్టుకున్నారు. బ్యాటరీ వెహికల్ ద్వారా చిన్నారులందరినీ ఒక అటవీ సందర్శన ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూపించారు. అనుభూతులను వ్యక్తపరిచే విధంగా చక్కని అటవీ ప్రదర్శనలు నిర్వహించినట్లుగా తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులకు బాల్య దశలోనే జంతువులను ఎలా ప్రేమించాలి ప్రకృతిని ఎలా సంరక్షించుకోవాలో తెలియజేయడమే దీని ఉద్దేశమని వారు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జిజ్ఞాసను తెలుపుతాయి. ఈ సందర్భంగా చక్కని ప్రదర్శన గావించిన చిన్నారులను అభినందించారు .



# బండ్ల అత్యుత్సాహం! బాబు,లోకేష్ లకు ఇరకాటం!!




**నంద్యాల, సెప్టెంబర్ 23, ( నంది పత్రిక)** టీటీడీ చైర్మన్ గిరిపై కన్నేసిన బ్లేడ్ బాబ్జి అలియాస్ బండ్ల గణేష్ చంద్రబాబు మనసు చూరగొనాలని, ఆయన్ని మునగచెట్టు ఎక్కించేశీదుకు ఇటీవల విపరీతంగా ప్రయత్నిస్తున్నాడు! అందులో భాగంగా బండ్ల మొన్న నారావారిపల్లె వెళ్ళి,చంద్రబాబు తల్లితండ్రుల సమాధుల వద్ద నివాళులు అర్పిస్తూ ఫోటోలు తీయించుకుని, బాబుని వాటర్ మాన్ ఆఫ్ ఏపీ, మహా నాయకుడు అంటూ తనదైన స్తోత్రపాఠాలతో ఆకాశానికి ఎత్తేశాడు! అంతా బాగానే ఉంది!ఆయితే తన మైలేజ్ కోసం ఆ ఫోటోలను బండ్ల పత్రికలకు వదిలాడు! ఈ అత్యుత్సాహమే ఇప్పుడు చంద్రబాబు,లోకేష్ లను ఇరకాటంలోకి నెట్టింది! ఇంతవరకూ బాబు తల్లితండ్రుల సమాధుల విషయమే తెలియని జనం ఆఫోటోలను చూసి ఆశ్చర్యానికి లోనవుతున్నారు!1997లో తండ్రి కర్జూర నాయుడు మృతి చెందినప్పుడు సిఎంగా ఉన్న చంద్రబాబు,ఇంటికి పెద్ద కుమారుడైనప్పటికీ, తండ్రి చితికి తనకు బదులుగా తమ్ముడు నారారామ్మూర్తి నాయుడు తో నిప్పు పెట్టించడంతో పాటు, నాటి నుండి నేటి వరకూ జయంతి, వర్ధంతి, తదితర ఏ ఒక్క సందర్భంలో కూడా చంద్రబాబు,లోకేష్ లలో ఏ ఒక్కరూ వారికి నివాళులు అర్పించిన పాపానపోలేదని, తమనాయకుడు్గా జగన్మోహన్ రెడ్డి ప్రతీ సందర్భంలోనూ ఇడుపులపాయ వెళ్ళి తన తండ్రి, మహానేత వైస్సార్ కు నివాళులు అర్పిస్తూ వస్తున్నారని వైసీపీ అభిమానులు సోషల్ మీడియాలోతీవ్రచర్చను లేవదీయడం టీడీపీకి ఇబ్బందిగా మారింది! చంద్రబాబుకు జన్మనిచ్చిన తల్లితండ్రులను బండ్ల మెచ్చుకున్నారుగాని,వారి పుత్రుడైన చంద్రబాబు,వారసుడైన లోకేష్ లు మాత్రం అధికారాన్ని పదిలం చేసుకోవడం కోసం ఎన్టీఆర్ కు నివాళులర్పిస్తారు తప్ప,కర్జూర నాయుడు, అమ్మన్నమ్మలకు ఏనాడు నివాళుల మాట దేవుడెరుగు, కనీసం వారి ఊసే ఎత్తేందుకు ధైర్యం చేయకపోవడం శోచనీయమంటూ సాక్షి టీవీ ,వైసీపీ సోషల్ మీడియాల్లో పెద్దఎత్తున జరుగుతున్న తీవ్రచర్చ టీడీపీకి సంకటంగా పరిణమించింది !తల్లీ,చెల్లీ అంటూ జగన్ ని టార్గెట్ చేస్తున్న టీడీపీని కౌంటర్ చేసేందుకు వైసీపీకి ఓఅద్భుతమైన ఆయుధాన్ని బండ్ల అందించడం విశేషం!! అమ్మ బండ్లా! నీ అతి వినయం దూర్తలక్షణం బుద్ధితో ఎంత పనిచేసావ్?! అంటూ టీడీపీనేతలు లోలోన తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు భోగట్టా?!!

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న తీవ్ర వాయుగండం



**నంద్యాల, సెప్టెంబర్ 23, ( నంది పత్రిక)**ఇవాళ, రేపు ఏపీ, తెలంగాణలకు రెడ్ అలర్ట్.. ఇవాళ అర్ధరాత్రి తీరం దాటనున్న వాయుగుండం.. నిన్న రాత్రి 11.30 గంటలకు విశాఖకు 180 కి.మీ. దూరంలో వాయుగుండం.. గంటకు 7 కి.మీ. వేగంతో కదులుతున్న వాయుగుండం.. కళింగపట్నానికి సమీపంలో తీరం దాటనున్న వాయుగుండం.. తీరం వెంబడి గంటలకు 60 కి.మీ. వేగంతో గాలులు.. పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ.. వాయుగుండం వల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

# శాంతిరాం కళాశాలలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 23 . (నంది పత్రిక ):** శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్), నంద్యాలలోని బేసిక్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మరియు బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని పెంపొందించే ఉద్దేశంతో అకౌంటబిలిటీ ఇన్ కెరీర్ అండ్ లైఫ్ అనే అంశంపై ఒకరోజు పెర్సనలిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను సెమినార్ హాల్‌లో నిర్వహించారు.విద్యార్థులు తమ విద్య, వృత్తి మరియు వ్యక్తిగత జీవితంలో బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడం, తమ చర్యలకు తామే జవాబుదారులుగా ఉండటం, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవడం మరియు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది.ఈ కార్యక్రమానికి లక్ష్మీపురం వేణుగోపాల్ సెల్ఫ్ మనాజ్మేట్ కార్పొరేట్ ట్రైనర్, లైఫ్ స్కిల్స్ కోచ్, సలేస్ అండ్ బిజినెస్ వనరుల వ్యక్తిగా హాజరై విద్యార్థులకు అకౌంటబిలిటీ, సెల్ఫ్ మణాజ్మేట్, లైఫ్ స్కిల్స్, కెరీర్ డెవలప్మెంట్ మరియు ప్రొఫెషనల్ గ్రోత్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు తమ కెరీర్‌లో విజయాన్ని సాధించడానికి కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, బాధ్యతాయుతమైన ప్రవర్తన, సమయపాలన, స్వీయ నియంత్రణ, లక్ష్య నిర్దేశం, నిర్ణయ సామర్థ్యం మరియు సానుకూల ఆలోచనా విధానం కూడా ఎంతో అవసరమని వనరుల వ్యక్తి వివరించారు.అలాగే, విద్యార్థులు తమ విజయాలు మరియు వైఫల్యాలకు ఇతరులను బాధ్యులను చేయకుండా, ప్రతి సందర్భంలో తమ పాత్రను గుర్తించి "నా నిర్ణయం నా బాధ్యత" అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. వ్యక్తిగత బాధ్యతను పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు తమ కెరీర్‌లో మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు విజయానికి అకడమిక్ పరిజ్ఞానంతో పాటు బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం మరియు జీవన నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతి నిర్ణయం మరియు చర్యకు బాధ్యత వహించే అలవాటును విద్యార్థి దశ నుంచే అలవరచుకోవాలని సూచించారు. బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డా. బి. శేషయ్య మాట్లాడుతూ, విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసంతో పాటు వృత్తిపరమైన బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొనే కెరీర్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.కార్యక్రమ కోఆర్డినేటర్ ఎ.జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులు తమ కెరీర్ మరియు వ్యక్తిగత జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధనకు నిరంతరం కృషి చేయడంతో పాటు తమ నిర్ణయాలకు జవాబుదారులుగా ఉండాలని తెలిపారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం మరియు స్వీయ నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వనరుల వ్యక్తితో పరస్పర చర్చలు మరియు ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా కెరీర్ బాధ్యత, వ్యక్తిగత బాధ్యత, స్వీయ నిర్వహణ మరియు జీవన నైపుణ్యాలపై విలువైన అవగాహన పొందారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బేసిక్ సైన్సెస్ విభాగాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది.




# నంద్యాల జిల్లా కొత్తపల్లి కేజీబీవీలో విషాదం

**నంద్యాల, సెప్టెంబర్ 23, ( నంది పత్రిక)** కొత్తపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని భవ్య ఆత్మహత్య..బాత్రూమ్‌లో ఫినాయిల్ తాగి సూసైడ్ చేసుకున్న విద్యార్థిని.. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ స్వాధీనం..ఘటనపై సమాచారం బయటకు రాకుండా గోప్యత పాటిస్తున్న విద్యాశాఖ, హాస్టల్ సిబ్బంది..ఒకే హాస్టల్‌లో ఉన్న ఇద్దరు అమ్మాయిల మధ్య నడిచిన ప్రేమ బంధమే ఆత్మహత్యకు కారణమనే అనుమానాలు.. ఘటనపై కేసు నమోదు చేసుకుని సూసైడ్ నోట్ ఆధారంగా లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు..

# కోట్ల నాయకత్వానికి జైకొట్టిన చనుగొండ్ల ప్రజలు
## టీడీపీలోకి 150 కుటుంబాల చేరిక



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 23** డోన్ మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన దాదాపు 150 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. డోన్ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీరాములు, బజారప్ప, ఏంకోబరావు, మాధవయ్య, డోన్ మండల అధ్యక్షుడు దశరథ రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మవరం సంజీవుడు సమక్షంలో గ్రామ ప్రజలు, మండల ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోపెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూలులో వైభవంగా ముగిసిన వినాయక నిమజ్జనం





## హంద్రీనీవాలో 1,050 విగ్రహాల నిమజ్జనం
## కర్నూలు వినాయక ఘాట్‌లో 1,000కు పైగా విగ్రహాలు
## ఉలిందకొండలో 96 విగ్రహాల నిమజ్జనం
## భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలో వినాయక నిమజ్జన వేడుకలు వైభవంగా, ప్రశాంతంగా ముగిశాయి. నగరంలోని వినాయక ఘాట్‌తో పాటు కర్నూలు నగర శివారులోని నన్నూరు టోల్‌ప్లాజా వద్ద హంద్రీనీవా, ఉలిందకొండ వద్ద కూడా పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులతో ఆయా ప్రాంతాలు సందడిగా మారాయి. కర్నూలు జిల్లాలో నీటి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వినాయక నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మంత్రి టీజీ భరత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. హంద్రీనీవాలో నీటి లభ్యతను పరిశీలించి అక్కడ కూడా నిమజ్జనం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ముందస్తు ప్రణాళికతో నిమజ్జన ఏర్పాట్లు చేపట్టారు.అర్ధరాత్రి తర్వాత పెరిగిన భక్తుల రద్దీ అర్ధరాత్రి దాటిన తర్వాత హంద్రీనీవా వద్ద వినాయక విగ్రహాల రాక మరింత పెరిగింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ గణనాథులను ఊరేగింపుగా తీసుకొచ్చిన భక్తులు హంద్రీనీవాలో నిమజ్జనం చేసేందుకు ఆసక్తి చూపారు. దీంతో నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలో సందడి నెలకొంది. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు పెద్ద సంఖ్యలో నిమజ్జన కార్యక్రమానికి తరలివచ్చారు. భారీ విగ్రహాలతో వాహనాలు వరుసగా రావడంతో హైవేపై వినాయక విగ్రహాలు బారులు తీరాయి. అధికారులు, పోలీసులు సమన్వయంతో ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. మూడు ప్రాంతాల్లో భారీగా నిమజ్జనం నన్నూరు టోల్‌ప్లాజా వద్ద హంద్రీనీవాలో 1,050 వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. కర్నూలు నగరంలోని వినాయక ఘాట్ వద్ద కేసీ కెనాల్‌లో 1,000 వరకు విగ్రహాలు నిమజ్జనం చేశారు. అలాగే ఉలిందకొండ వద్ద 96 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. హంద్రీనీవాలో బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. అర్ధరాత్రి తర్వాత విగ్రహాల రాక పెరిగింది. భారీ సంఖ్యలో విగ్రహాలు తరలి వచ్చినప్పటికీ ముందస్తు ఏర్పాట్ల కారణంగా నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారు.నీటి కొరత ఉన్న పరిస్థితుల్లోనూ ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయడం ద్వారా భక్తులకు సౌకర్యం కల్పించారు. హంద్రీనీవా, కేసీ కెనాల్, ఉలిందకొండ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిమజ్జన సదుపాయాలను భక్తులు వినియోగించుకున్నారు. మొత్తంగా కర్నూలు నగరంలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. అధికారులు, పోలీసులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.

# డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బేతంచెర్లకు రాక.



**బేతంచెర్ల సెప్టెంబర్ 23 ( నంది పత్రిక ).** డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బేతంచెర్ల పట్టణంనకు గురువారం రానున్నారు.గురువారం ఉదయం పదిన్నర గంటలకుబేతంచర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యూటీ మోడల్( హెచ్ఎఎం ) పథకం ద్వారా బేతంచర్ల పట్టణంలో 17 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం ఉదయం 11 గంటలకుబేతంచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలో హౌసింగ్ పథకం ద్వారా 161 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున కూటమి నాయకులు, కార్యకర్తలు,ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా తెలుగు దేశం పార్టీ కార్యాలయ - బేతంచెర్ల వారు ప్రకటన ద్వారా తెలియ జేశారు.

# రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు ఎంపిక




**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 23 ( నంది పత్రిక )** నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ పాఠశాల పదో తరగతి విద్యార్థులు క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.నంద్యాల జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్పీజీ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీలలో శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.ఈ ఎంపిక పోటీలలో పాఠశాల 10వ తరగతి విద్యార్థులు హరీష్ , తరుణ్ , చార్విత్ , సుమంత్ అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 11, 12 తేదీలలో గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నంద్యాల జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన పీఈటీ ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ సుధాకర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో సైతం ప్రతిభ కనబరిచి పాఠశాలకు, నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీలలో విజయవంతంగా రాణించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కదిరినాయుడుపల్లి క్లస్టర్‌లో ఘనంగా ఉపాధ్యాయుల సత్కారం




**మర్రిపాడు సెప్టెంబర్ 23నంది పత్రిక :** కదిరినాయుడుపల్లి క్లస్టర్ పరిధిలోని చుంచులూరు ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు దొంతు రత్నయ్య,కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాల నుంచి మర్రిపాడు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మున్నెల్లి రవి,కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలలో ఎం.టీ.ఎస్ ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన బద్దల అయ్యవారయ్యలను కదిరినాయుడుపల్లి క్లస్టర్ నందు ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర మాట్లాడుతూ పై ముగ్గురు ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి అంకితభావంతో సేవలందించారని కొనియాడారు.వారి ఉత్తమ సేవలు,నిబద్ధత కదిరినాయుడుపల్లి క్లస్టర్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన రత్నయ్య సేవలను ఘనంగా కొనియాడుతూ,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అవార్డు అందుకున్న మున్నెల్లి రవి అంకిత భావాన్ని,విద్యార్థుల భవిష్యత్తు పట్ల వారికున్న శ్రద్ధను,వృత్తిపట్ల వారికున్న నిబద్ధతను అభినందించారు.అలాగే బదిలీపై వెళుతున్న బద్దల అయ్యవారయ్యకు భవిష్యత్ సేవల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య,మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి,బ్రాహ్మణపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు గంపల శ్రీనివాసులు,చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్,కదిరినాయుడుపల్లి క్లస్టర్ సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు శివయ్య,విజయారెడ్డి,సుబ్బారెడ్డి,శ్రీనివాసులు,మనోజ్,ప్రసాద్,నాని బీబీ,రాజేంద్రకుమార్,వెంకటరెడ్డి,సీఆర్ఎంటీ లు భాగ్యమ్మ,కస్తూరయ్య,మండల విద్యాశాఖ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు,అకడమిక్ ఇన్స్ట్రక్టర్ మహాలక్ష్మి,పూర్వ విద్యార్థి తరుణ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 23 (నంది పత్రిక):** మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రిసర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహాశీల్దార్ నాగ వీణ వీఆర్వోలకు సూచించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహాశీల్దార్ నాగవీణ రెవెన్యూ పరమైన అంశాలపై వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరిధిలో ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూములలో రైతుల నుండి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామన్నారు. గ్రామాలలో ఇంటి స్థలాల పంపిణీ కొరకు సేకరించిన స్థలాల వివరాలు అందజేయాలని వీఆర్వోలకు సూచించామన్నారు. ఇంకా పలు రెవెన్యూ అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందని, గ్రామాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామని తహాశీల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖరయ్య, ఆర్ఐ ఆదిశేషయ్య, వీఆర్వోలు పాల్గొన్నారు.

# సబ్సిడీ తో పశుగ్రాస విత్తనాలు పంపిణీ .

**రుద్రవరం సెప్టెంబర్ 23 (నంది పత్రిక):** ప్రభుత్వం సబ్సిడీ తో పాడి రైతులకు పశు గ్రాస విత్తనాలను పంపిణీ చేస్తుందని పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. స్థానిక పశు వైద్యశాలకు బుధవారం 19 (50 ఖస్త్ర ) పశుగ్రాస జొన్న విత్తనాల బస్తాలు వచ్చాయి. ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు అలాగే పశుగ్రాస కొరత నివారించేందుకు పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. పశు సంవర్ధక శాఖ 75% రాయితీ కింద 5 కేజీల ప్యాకెట్ 115 రూపాయలకు పాడి రైతులకు పశుగ్రాస జొన్న విత్తనాలను అందిస్తుందని, ఈ వశుగ్రాస జొన్న విత్తనాలతో 6నెలల కాలం పాటు పశువులకు పశుగ్రాసం అందుతుందని ఏడిఏ తెలిపారు. ఆయనతోపాటు ఆలమూరు పశువైద్యాధికారి నాగ ప్రసన్న, సిబ్బంది, గోపాలమిత్రులు ఉన్నారు.



# పదవి కాలం ముగిసిన ప్రజా ప్రతినిధులకు ఘన వీడ్కోలు

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 23** డోన్ పట్టణం నందు స్థానిక జడ్పీ అతిథి గృహంలో తమ పదవి కాలం ముగిసిన ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటీసీ సభ్యులను అధికారులు బుధవారం ఘనంగా సత్కరించి వేడుకోలు పలికారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు తమ పదవీకాలంలో చేసిన సేవలను అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేగటి రాజశేఖర్ రెడ్డి కి శాలువాలు, పూలదండలు,పుష్పగుచ్చాలతో సత్కరించి వారి సేవలకు అభినందనలు తెలిపారు. పదవి కాలం ముగియడం భావోద్వేగంగా ఉంది ముగిసిన అనంతరం ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి తన పదవి కాలంలో ప్రజలకు సేవ అవకాశం కల్పించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజల సహకారం, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పదవిలో ఉన్నా లేక పోయిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.



# ధర్నా చేశామని రైతులకు ఆలస్యంగా నీళ్లు

## మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 24:** ఎండిపోతున్న పంటలకు నీళ్లు ఇవ్వాలని ఉద్దేశంతో రైతులతో కలిసి తాను ధర్నా చేశానన్న అక్కసుతో ఆరు రోజుల వరకు రైతులకు నీళ్లు ఇవ్వలేదని శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆరోపించారు. ఎంపీటీసీలు, జడ్పిటిసి, మండల పరిషత్ అధ్యక్షుడి పదవి కాలం పూర్తయిన సందర్భంగా బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ ఆవరణంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, కేసీ కాలువ తెలుగు గంగ కాలువలకు నీరు ఇవ్వడం వల్ల రైతులు వేసుకున్న పంటలు పచ్చగా ఉండడం చూసి తాను సంబరపడుతున్నానని అన్నారు. భగవంతుని దయవల్ల అధికంగా వర్షాలు కురిసి శ్రీశైలం జలాశయానికి నీళ్లు వస్తే రైతులు పంటలు వేసుకునే స్థితిలో ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రజలు తమ సమస్యలను గురించి ఎమ్మెల్యేను అడగలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. తాను రైతు బిడ్డనని, రైతు సమస్యల కోసం ఎందాకనైనా పోరాటాలు చేస్తానని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు దిగ్విజయంగా పదవులు చేపట్టి పదవీ విరమణ చేసిన వారందరికీ శిల్ప అభినందనలు తెలియజేశారు. తాను ఇచ్చిన పదవులకు ఎంపీటీసీలు ఎంపీపీ వన్నె తెచ్చే విధంగా పనిచేశారని అన్నారు. రాజకీయాల్లో నిజాయితీ అనేది ఉండాలని, శిల్ప కుటుంబాన్ని ప్రజలు ఎన్నోసార్లు ఆదరించి బండి ఆత్మకూరు మహానంది మండలాల్లో వేల మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో విజయాలు సాధించామని, మనలో మనం ఐకమత్యంగా లేకపోవడం వల్ల బండి ఆత్మకూరు మండలంలో నాలుగు మహానందిలో ఒకటి వెలుగోడు మండలంలో రెండు సర్పంచి స్థానాలను కోల్పోవడం జరిగిందని అన్నారు. రాబోవు రోజులలో తనను వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వద్ద కూర్చోబెట్టే విధంగా కార్యకర్తలందరూ పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు జె రెడ్డి చిన్న సంజీవరెడ్డిని, ఎంపీటీసీ సభ్యులను శిల్పా చక్రపాణి రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి సన్మానించి సత్కరించారు.

**పాదాభివందనం అంటూ ఎంపీపీ ప్రసంగం** అనంతరం జరిగిన సభలో మండల పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కార్యకర్తలకు పాదాభివందనాలు అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. తాను పనిచేసిన ఐదేళ్ల కాలంలో వివాద రహితుడిగా పనిచేశానని, అధికారులందరూ తనకు సంపూర్తిగా సహకరించడం జరిగిందని అన్నారు. తన పట్ల నమ్మకం ఉంచి నాకు ఎంపీపీ పదవి ఇచ్చిన శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజకీయాలకు అతీతంగా 10వ ఆర్థిక సంఘం నిధులను 2021 నుండి 2026 వరకు ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా, అన్ని గ్రామాలకు నిధులను ఖర్చు చేయడం జరిగిందని సంజీవరెడ్డి పేర్కొన్నారు.రాబోవు రోజులలో వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఇందుకు ప్రజలు కార్యకర్తలు అందరూ తనకు సంపూర్తిగా మద్దతు తెలిపాలని దే రెడ్డి విజ్ఞప్తి చేశారు. తన పదవీకాలంలో తనకు పూర్తిగా సహకరించి ముందుకు నడిపించిన పాత్రికేయులు అందరికీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ శశికలారెడ్డి, వైయస్సార్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ తో పాటు అన్ని గ్రామాలకు చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృత్తి విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్



**డోన్ : నంది పత్రిక సెప్టెంబరు 23**ఉడుములపాడు ఆదర్శ పాఠశాలలో 9 నుంచి 12వ తరగతి వరకు వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. వృత్తి విద్యా శిక్షణలో భాగంగా విద్యార్థులను స్థానిక ఐటీఐ కళాశాలకు తీసుకెళ్లి సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రికల్ వైరింగ్ ల్యాబ్‌లను విద్యార్థులు సందర్శించి వాటి పనితీరును తెలుసుకున్నారు. ఐటీఐ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆయా సాంకేతిక అంశాలను విద్యార్థులకు వివరించారు. వృత్తి విద్యా ఉపాధ్యాయులు నాగేష్‌దత్త, గురుమోహన్, రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ విజిట్ విద్యార్థులకు భవిష్యత్ ఉపాధి, నైపుణ్యాలపై అవగాహన పెంచుతుందని పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.శిరీష తెలిపారు.

# కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బరిలో సిపిఐ

## కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని15 వార్డులలో సిపిఐ అభ్యర్థులు పోటీ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థితో పాటుగా, 15 వార్డులలో కార్పొరేటర్ గా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభ్యర్థిలు పోటీ చేస్తున్నట్టు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్‌పి.రామచంద్రయ్య తెలియజేశారు బుధవారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు సిపిఐ నగర కార్యవర్గ సమావేశం నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కామ్రేడ్ పి రామచంద్రయ్య మాట్లాడుతూ కర్నూలు నగర కార్పొరేషన్ పరిధిలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందని ముఖ్యంగా గూడు లేని పేద ప్రజల కోసం భూ పోరాటాలు నిర్వహించి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని కార్మికుల ఉద్యోగస్తుల మహిళల హక్కుల కోసం ప్రజల పక్షాన పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు మేయర్ గా కార్పొరేటర్స్ గా పోటీ చేస్తున్నారని కావున కర్నూల్ నగర ప్రజలు మీ హక్కుల కోసం పోరాడే సిపిఐ నాయకులకు ఓట్లు వేసి ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కమ్యూనిస్టులు గెలిచిన అప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమైంది అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు తీసుకోవడం దాడులు చేసుకోవడం కేసులు పెట్టుకోవడం తప్ప కర్నూలు నగరంలోని ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారికి అర్థం కావడం లేదు రాష్ట్రంలో దేశంలో కూడా పేద మధ్యతరగతి ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారు ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం మేయర్ ఎన్నిక రాజస్థాన్ లోని సోనీ మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ ఎన్నిక అధికార పార్టీలకు వ్యతిరేకంగా ఓట్లు వేసి కమ్యూనిస్టులను గెలిపించడం జరిగినది కర్నూలు నగరంలో కూడా ఇలాంటి చరిత్ర పునరావృతం కావాలని పేద మధ్య తరగతి ఉద్యోగులు ప్రజలు చైతన్యవంతులై మూడో ప్రత్యామ్నాయ వైపు ఆలోచన చేసి కమ్యూనిస్టులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నక్కి లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జె లలితమ్మ, కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి సహాయ కార్యదర్శి లు జి చంద్రశేఖర్, డి శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, సురేష్, గిడ్డమ్మ, భారతి, బిషన్న, వెంకటేష్, ఈశ్వర్, భద్ర కుమార్, కృష్ణ రెడ్డి, అన్వార్, సి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్లకు ఒకరోజు శిక్షణ

## డి డి ఓ అశ్వని కుమార్ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమం



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం నాయకల్లు గ్రామ పంచాయతీ నందు కోడుమూరు మండలం నుండి అన్ని గ్రామ పంచాయతీల పిడిఓలు, గ్రీన్ అంబాసిడర్లకు కల్లూరు మండలం నాయకల్లు గ్రామంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం పంచాయితీ అధికారులు నిర్వహించారు. ఫీల్డ్ లో తిరిగి ఇంటింటి నుండి తడి చెత్త పొడి చెత్తను ఏ విధంగా సేకరించాలి అనే విషయాన్ని గ్రామంలో తిరిగి వివరించారు. తర్వాత ఎస్ డబ్ల్యూ పి సి దగ్గర వర్మిని ఏ విధంగా తయారు చేయాలనే విషయాన్ని, పొడి చెత్తను ప్రతి 15 రోజులకు ఒకసారి స్వచ్ఛ రథ మునకు అమ్మి ప్రజలు ఆర్థికంగా సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిడిఓ అశ్విని కుమార్, కల్లూరు ఎంపీడీవో శ్రీనివాసులు, కోడుమూరు ఎంపీడీవో రాముడు, డి ఎల్ పి ఓ లక్ష్మీ, డిప్యూటీ ఎంపీడీవోలు నగేష్, మంజుల, పిడిఓ శేషన్న, రిసోర్స్ పర్సన్స్ జగన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా దస్తగిరి స్వామి గ్యార్మి పండగ వేడుకలు

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 23** పట్టణంలోని కొండపేట బిలాల్ మసీదు సమీపంలో 1985లో స్థాపించబడిన శ్రీశ్రీశ్రీ దస్తగిరి స్వామి జెండాకట్ట వద్ద గ్యార్మి పండగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి అక్బర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గూడూరు పీఠాధిపతి సయ్యద్ అజ్గర్ హుస్సేన్, ఆస్థాన సికందర్య యాడికి బషీర్ అహ్మద్, కోడుమూరు మదన్‌షా వలి దర్గా పీఠాధిపతి హమిది ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం దస్తగిరి స్వామి ఆస్థాన జెండాతో వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి జెండాకట్ట వద్దకు చేరుకున్నారు. భక్తులు చాదర్ సమర్పించి ప్రత్యేక దువా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి, పీఠాధిపతి అక్బర్ బాషా ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు. వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పదవులకు వన్నె తెచ్చేలా పనిచేశారు





## మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 24:** ఎండిపోతున్న పంటలకు నీళ్లు ఇవ్వాలని ఉద్దేశంతో రైతులతో కలిసి తాను ధర్నా చేశానన్న అక్కసుతో ఆరు రోజుల వరకు రైతులకు నీళ్లు ఇవ్వలేదని శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆరోపించారు. ఎంపీటీసీలు, జడ్పిటిసి, మండల పరిషత్ అధ్యక్షుడి పదవి కాలం పూర్తయిన సందర్భంగా బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ ఆవరణంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, కేసీ కాలువ తెలుగు గంగ కాలువలకు నీరు ఇవ్వడం వల్ల రైతులు వేసుకున్న పంటలు పచ్చగా ఉండడం చూసి తాను సంబరపడుతున్నానని అన్నారు. భగవంతుని దయవల్ల అధికంగా వర్షాలు కురిసి శ్రీశైలం జలాశయానికి నీళ్లు వస్తే రైతులు పంటలు వేసుకునే స్థితిలో ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రజలు తమ సమస్యలను గురించి ఎమ్మెల్యేను అడగలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. తాను రైతు బిడ్డనని, రైతు సమస్యల కోసం ఎందాకనైనా పోరాటాలు చేస్తానని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు దిగ్విజయంగా పదవులు చేపట్టి పదవీ విరమణ చేసిన వారందరికీ శిల్ప అభినందనలు తెలియజేశారు. తాను ఇచ్చిన పదవులకు ఎంపీటీసీలు ఎంపీపీ వన్నె తెచ్చే విధంగా పనిచేశారని అన్నారు. రాజకీయాల్లో నిజాయితీ అనేది ఉండాలని, శిల్ప కుటుంబాన్ని ప్రజలు ఎన్నోసార్లు ఆదరించి బండి ఆత్మకూరు మహానంది మండలాల్లో వేల మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో విజయాలు సాధించామని, మనలో మనం ఐకమత్యంగా లేకపోవడం వల్ల బండి ఆత్మకూరు మండలంలో నాలుగు మహానందిలో ఒకటి వెలుగోడు మండలంలో రెండు సర్పంచి స్థానాలను కోల్పోవడం జరిగిందని అన్నారు. రాబోవు రోజులలో తనను వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వద్ద కూర్చోబెట్టే విధంగా కార్యకర్తలందరూ పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు జె రెడ్డి చిన్న సంజీవరెడ్డిని, ఎంపీటీసీ సభ్యులను శిల్పా చక్రపాణి రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి సన్మానించి సత్కరించారు.

**పాదాభివందనం అంటూ ఎంపీపీ ప్రసంగం** అనంతరం జరిగిన సభలో మండల పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కార్యకర్తలకు శిరసు వంచి పాదాభివందనాలు అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు.

తాను పనిచేసిన ఐదేళ్ల కాలంలో వివాద రహితుడిగా పనిచేశానని, అధికారులందరూ తనకు సంపూర్తిగా సహకరించడం జరిగిందని అన్నారు. తన పట్ల నమ్మకం ఉంచి నాకు ఎంపీపీ పదవి ఇచ్చిన శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా 10వ ఆర్థిక సంఘం నిధులను 2021 నుండి 2026 వరకు ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా, అన్ని గ్రామాలకు నిధులను ఖర్చు చేయడం జరిగిందని సంజీవరెడ్డి పేర్కొన్నారు.రాబోవు రోజులలో వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఇందుకు ప్రజలు కార్యకర్తలు అందరూ తనకు సంపూర్తిగా మద్దతు తెలిపాలని దే రెడ్డి విజ్ఞప్తి చేశారు. తన పదవీకాలంలో తనకు పూర్తిగా సహకరించి ముందుకు నడిపించిన పాత్రికేయులు అందరికీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ శశికలారెడ్డి, వైయస్సార్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ తో పాటు అన్ని గ్రామాలకు చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హానికర వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి..!

## ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి



**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 23 నంది పత్రిక** : హానికర వ్యర్థాల నిర్వహణ, రవాణా, ప్రీ-ప్రాసెసింగ్, సహ-ప్రాసెసింగ్ ప్రక్రియల్లో పర్యావరణ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ సంస్థ (ఏపీఈఎంసీఎల్) చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. బుధవారం వైఎస్ఆర్ కడప జిల్లాలోని భారతి సిమెంట్స్ పరిశ్రమతో పాటు ముద్దనూరు మండలంలోని జీఎం ఎకో సర్వీసెస్ ఎల్ఎల్‌పీ పరిశ్రమలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హానికర వ్యర్థాల నిర్వహణ, ప్రీ-ప్రాసెసింగ్, సహ-ప్రాసెసింగ్ ప్రక్రియలను పరిశీలించారు.భారతి సిమెంట్స్‌లోని హానికర వ్యర్థాల సహ-ప్రాసెసింగ్ విభాగాన్ని పరిశీలించిన చైర్మన్, వ్యర్థాలను నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాన్ని తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులు, వ్యర్థాల నిర్వహణ విధానాలను పరిశీలించారు.అనంతరం ముద్దనూరు మండలంలోని జీఎం ఎకో సర్వీసెస్ ఎల్ఎల్‌పీ హానికర వ్యర్థాల ప్రీ-ప్రాసెసింగ్ కేంద్రాన్ని సందర్శించి, ప్రీ-ప్రాసెస్ చేసిన వ్యర్థాలను నిబంధనల ప్రకారం అనుమతించబడిన సిమెంట్ పరిశ్రమలకు తరలిస్తున్నారా లేదా అనే వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, నిబంధనల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రెండు పరిశ్రమలకు సంబంధించిన హానికర వ్యర్థాల నిర్వహణ వివరాలను ఏపీఈఎంసీఎల్ అంతర్జాల వేదికలో పరిశీలించడంతో పాటు, వ్యర్థాల రవాణా, కదలికలను పర్యవేక్షించేందుకు వినియోగిస్తున్న జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను కూడా తనిఖీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిశ్రమల ప్రాంగణాల్లో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని పోలంరెడ్డి దినేష్ రెడ్డి సూచించారు. ఈ పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) ఈఈ సుధా కురుబ, ఏపీఈఎంసీఎల్ అధికారులు, సిబ్బంది, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కర్నూలులో విజయవంతంగా ముగిసిన గణనాథుల నిమజ్జనం

## సుమారు 30 గంటలపాటు ప్రశాంతంగా నిమజ్జనం

## పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా పూర్తి

## అన్ని శాఖల సమన్వయంతో సజావుగా నిర్వహణ

## పగలు, రాత్రి కమిషనర్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న గణనాథుల నిమజ్జన కార్యక్రమం ఈ ఏడాది కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విజయవంతంగా ముగిసింది. సుమారు 30 గంటలపాటు సాగిన నిమజ్జన కార్యక్రమానికి నగరపాలక సంస్థ పకడ్బందీగా చేసిన ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయంతో ప్రశాంతంగా పూర్తయ్యింది. రాష్ట్ర మంత్రివర్యులు టి.జి. భరత్ ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన సూచనలు అందిస్తూ శాఖల మధ్య సమన్వయం చేశారు. మరోవైపు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిమజ్జన ప్రాంతంలోనే ఉండి మొత్తం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎదురైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులను సమన్వయం చేశారు. నిమజ్జన సమయంలో కొన్ని విగ్రహాలను తీసుకొస్తున్న వాహనాలు పంక్చర్ కావడంతో వాటిని సురక్షితంగా హిటాచీల సహాయంతో తరలించి నిమజ్జనం చేయించడం, వర్షం కారణంగా దెబ్బతిన్న ఏర్పాట్లను వెంటనే పునరుద్ధరించడం వంటి పలు సవాళ్లను కమిషనర్ మరియు నగరపాలక యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అదేవిధంగా నిమజ్జనానికి అవసరమైన నీటి ప్రవాహాన్ని పెంచేందుకు జలవనరుల శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టారు. ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తూ నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు ఎంతో కృషి చేశారు.



# కడప జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కే ఎఫ్ డబ్ల్యు జర్మనీ బృందం

## పరిశోధనల ఫలితాలు భేష్

**కడప బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** కే ఎఫ్ డబ్ల్యు జర్మనీ బ్యాంకుకు చెందిన పరిశోధన భాగస్వాముల బృందం బుధవారం వైఎస్సార్ కడప జిల్లాలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ అమలు తీరు, రైతుల అనుభవాలు, పంటల సాగు విధానాలతో పాటు రైతుల ఆదాయ పరిస్థితులు, మార్కెట్ అనుసంధానం, పరిశోధన ఆధారిత వ్యవసాయ విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ పర్యటనలో కే ఎఫ్ డబ్ల్యు జర్మనీకి చెందిన ఆర్థికవేత్త ఐరిస్ హార్డర్, కే ఎఫ్ డబ్ల్యు న్యూఢిల్లీ సీనియర్ నిపుణురాలు సంగీత అగర్వాల్ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా తొలుత పులివెందుల మండలంలోని డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని అరటి సాగు క్షేత్రాలను బృందం సందర్శించింది. రసాయన వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న క్షేత్రంతో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న క్షేత్రాన్ని పరిశీలించారు. రెండు విధానాల్లో అనుసరిస్తున్న సాగు పద్ధతులు, పంట నిర్వహణ, దిగుబడి, రైతుల అనుభవాలు, ఆదాయ పరిస్థితులపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో బృంద సభ్యులు మాట్లాడి వ్యవసాయ అనుభవాలను తెలుసుకున్నారు. రైతులు తమ సాగు విధానాలు, పంటల ద్వారా పొందుతున్న ఆదాయం, మార్కెట్లో ఎదురవుతున్న సమస్యలు, ఉత్పత్తులకు న్యాయమైన ధరలు పొందేందుకు అవసరమైన చర్యలు వంటి అంశాలను వివరించారు. రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఎగుమతుల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలపై కూడా చర్చించారు. అనంతరం పులివెందుల మండలం ఎర్రం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు శివకుమారి సాగు చేస్తున్న యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ (యూ.ఓ.ఆర్.) ప్రాజెక్టు పరిధిలో కొనసాగుతున్న అరటి క్షేత్రాన్ని బృంద సభ్యులు పరిశీలించారు. అరటి సాగులో పంట అనంతరం లభించే అరటి కాండాన్ని విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి వినియోగించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం పొందేందుకు గల అవకాశాలపై బృందం చర్చించింది. రైతులను ప్రాసెసింగ్ కేంద్రాలు, మార్కెట్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ ఆదాయాన్ని మరింత పెంచుకునే అవకాశాలను పరిశీలించారు. అనంతరం పులివెందులలోని ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ అగ్రోఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్‌లో జర్మనీ బృందంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిశోధనలు, అధ్యయనాలు, వాటి ద్వారా సాధిస్తున్న ఫలితాలు, పరిశోధనల ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలు, క్షేత్రస్థాయిలో వాటి వినియోగంపై వివరించారు. ఈ సందర్భంగా పరిశోధనల ద్వారా సాధిస్తున్న ఫలితాలను సంగీత అగర్వాల్ అభినందించారు. పరిశోధన సంస్థలు, శాస్త్రవేత్తలు, రైతులు, రైతు మార్గదర్శకుల మధ్య సమన్వయం ద్వారా ప్రకృతి వ్యవసాయంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో కే ఎఫ్ డబ్ల్యు బృందం, రైతు శాస్త్రవేత్తలు, రైతు మార్గదర్శకులతో పరస్పర చర్చలు జరిపింది. ఈ పర్యటనలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు జి. మురళీధర్, శివకుమార్, సుధాకర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్, అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి వసంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం.

### ఎంపిడిఓ ఎంసి & మెడికల్ ఆఫీసర్స్.



**బేతంచెర్ల సెప్టెంబర్ ( నందిపత్రిక ).** బేతంచెర్ల ఎంపీడీఓ ఎం.ఫజుల్ రహెమాన్ మరియు రూరల్ & అర్బన్ మెడికల్ ఆఫీసర్స్ సంయుక్తంగా బేతంచెర్ల మండలంలో గల 47వేల 570 మంది పిల్లలకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో మందుల పంపిణీ కార్యక్రమంను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. అందులో భాగంగా 25/9/2026 శుక్రవారం అన్ని ప్రాంతాలలో,కేంద్రాలలో, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలలోను అలాగే అంగన్ వాడి కేంద్రాల యందు, బేతంచెర్ల అర్బన్ లో 37 వేల 370 మంది పిల్లలకు, మండలంలో 10 వేల 2 వందల మంది పిల్లలకు మొత్తంగా 47 వేల 5 వందల 70 మంది పిల్లలకు ఉచితంగా మందులు వేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమము గురించి ప్రజలకు అధికారులు,ఆందరూ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంను విజయ వంతం చేయాలని, మండలంలోని అధికారులను,అనధికారులను, ప్రజలను కోరారు.

## కర్నూలులో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవం.

### ఐకమత్యం, మతసామరస్యాన్ని చాటిన కర్నూలు ప్రజలకు కర్నూలు ఎస్పీ కృతజ్ఞతలు.

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలులో గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రజలందరూ ఐకమత్యంతో, ప్రశాంతంగా నిర్వహించుకొని మతసామరస్యాన్ని చాటారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని కర్నూలు ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా సహకరించిన గణేష్ మహోత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలు, ప్రభుత్వ శాఖలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పోలీసు యంత్రాంగం, ట్రైనీ పోలీసులు, ఇతర జిల్లాల పోలీసులు, యువత, మీడియా , పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, ప్రతి ఒక్కరికీ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మాదకద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పటిష్ట చర్యలు




### మహిళా భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన
### గంజాయి సాగు, మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా పై జీరో కల్టివేషన్ విధానం.
### 'ఆపరేషన్ త్రిశూల్'ను ప్రారంభించిన కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎన్‌కార్డ్ (బీజూ=ణ) సమావేశంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ, గంజాయి సాగు, అక్రమ రవాణా నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహిళా భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత అనే మూడు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించే 'ఆపరేషన్ త్రిశూల్' పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి సాగు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో తహశీల్దార్లు, పోలీసు, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో 'వజ్ర ప్రహార్' సోదాలు నిర్వహించాలని ఆదేశించారు. గంజాయి సాగు లేదా మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మిరప తోటలో సుమారు 10 గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 300 డ్రగ్స్ టెస్టింగ్ కిట్లలో ఇప్పటివరకు 114 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం గుర్తించిన వారిని అవసరమైన మేరకు కర్నూలు, విశాఖపట్నం, కోయంబత్తూరు డి–అడిక్షన్ కేంద్రాలకు పంపించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

డి–అడిక్షన్ కేంద్రంలో సిబ్బంది కొరతను పరిష్కరించేందుకు అవసరమైన నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, బాధితులకు నిరంతర పర్యవేక్షణ, కౌన్సెలింగ్, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గంజాయి సాగు, మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు సంబంధిత అధికారులకు లేదా 1972 హెల్ప్‌లైన్‌కు తెలియజేసి మాదకద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ..., 'ఆపరేషన్ త్రిశూల్'లో భాగంగా మహిళా భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రతపై జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళలపై నేరాల నివారణ, గంజాయి సాగు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై జీరో కల్టివేషన్ విధానంతో చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మహిళా భద్రతపై ముఖ్యంగా ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్వాక్రా, మెప్మా, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలు, మహిళా పోలీసులు, ప్రధానోపాధ్యాయులు తదితర విభాగాలను భాగస్వామ్యం చేసి గ్రామస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. డ్వాక్రా, మెప్మా మహిళా సంఘాల సమావేశాలు, గ్రామస్థాయి సమావేశాల ద్వారా మహిళలకు భద్రతా చర్యలు, అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే 15 రోజుల్లో లేదా వచ్చే నెలలో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈగల్ టీమ్ కార్యక్రమాలపై సమీక్షమాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఇప్పటివరకు 5 పల్లెబాట కార్యక్రమాలు, 13 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. లీప్ యాప్ ద్వారా అందిన రెండు ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సంబంధిత పోలీసు అధికారులను పంపించి సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. 1972 హెల్ప్‌లైన్‌కు వచ్చిన రెండు ఫిర్యాదుల్లో ఒక కేసులో కౌన్సెలింగ్ అందించగా, మరో కేసులో గంజాయికి బానిసైన వ్యక్తిని డి–అడిక్షన్ కేంద్రంలో చేర్పించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రజల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెంచేందుకు 'ఈగల్ ఏపీ 1972 కర్నూలు ' పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజీని ప్రారంభించి, డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన 30 సెకన్ల వీడియోలు, రీల్స్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు అధికారులు వివరించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, మహిళా భద్రత, రోడ్డు భద్రత వంటి అంశాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సూచించారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, గంజాయి సాగు వంటి కార్యకలాపాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను ప్రజలకు మరింత విస్తృతంగా చేరువ చేయడంతో పాటు, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'ఆపరేషన్ త్రిశూల్' పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచి, అందిన సమాచారంపై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శాంతి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, డీఈఓ సుధాకర్, సెట్కూర్ సీఈఓ వేణుగోపాల్, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన్న, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, డీసీఆర్బీ (ఎన్‌డీపీఎస్ నోడల్ అధికారి) సీఐ గుణశేఖర్ బాబు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్,మహిళా పీఎస్ సీఐ మస్తాన్ వలి , డిటిఆర్బి సిఐ ఆదిలక్ష్మి, ఈగల్ టీం ఆర్ఎస్ఐ రమేష్ బాబు, ఈగల్ టీమ్ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసిన నేతలు.



**వెలుగోడు సెప్టెంబర్ 23 నంది పత్రిక :** వెలుగోడు పట్టణం లోని వై ఎస్ఆర్సిపి సీనియర్ నేతలు బి.వి.జనార్దన్ , బోయ వెంకట రంగయ్య లు మంగళవారం విజయవాడ తాడేపల్లి క్యాంపు కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని కలిశారు. వీరు ఇరువురు 26ఏళ్ళు గా కాంగ్రెస్ పార్టీ లో ఉండి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్నారు. జనార్దన్ తండ్రి అయ్యన్న కాంగ్రెస్ పార్టీ ఉంటూ సర్పంచ్ రామాంజనేయులు హయాంలో వార్డు మెంబెర్ గా పని చేశారు. ఆ తర్వాత తండ్రి బాటలోనే వైఎస్ఆర్ సీపీ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతూ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాలు పాటిస్తూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేశారు. బోయ వెంకట రంగయ్య కూడా 2000 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత గా బి. సి నాయకులు గా కొనసాగుతున్నారు. వీరికి జగన్ పార్టీ అభివృద్ధి కొరకు , స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు.

## ముగిసిన ఎంపీపీ పదవీకాలం...

### ఎంపీటీసీలను సన్మానించిన మండల అధికారులు



**చాగలమర్రి సెప్టెంబర్ 23 నంది పత్రిక** మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్స్ పదవీకాలం బుధవారం నాటికి ముగిసిన సందర్భంగా ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, మండలంలోని వివిధ శాఖ మండల అధికారులు సన్మానించారు. ఎంపీపీ పదవీకాలంలో అధికారులు పార్టీలకు అతీతంగా సహకరించారని ఎంపీపీ వీరభద్రుడు తెలిపారు. పార్టీలకు వర్గాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించుటకు వివిధ శాఖ అధికారులు సిబ్బంది సహకరించారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు ముళ్ళ రఫీ, ఆశీర్వాదమ్మ, మండలంలోని ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ ల నిమజ్జన మహోత్సవం

### బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో, అంగరంగా వైభవంగా 45 వ శ్రీ గణేష్ నిమజ్జన మహోత్సవం శోభాయాత్ర శ్రీ రాంబట్ల దేవాలయం నుంచి స్వామి వివేకానంద యూత్ నందు గణనాథుడు నవరాత్రుల పూజలందుకున్న లడ్డును నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి వరుసగా ఆరు సంవత్సరాలుగా లడ్డును కైవసం చేసుకున్నారు ఈ సంవత్సరం 4.లక్షలకు రూపాయలకు దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో యం యల్ ఎ చరితమ్మ మంత్రి టి జి భరత్, లు పాల్గొన్నారు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది గణనాథుల విగ్రహాలు భక్తుల కోలాహలం మంగళవాయిద్యాలు భక్తి నినాదాల మధ్య నిమజ్జనానికి తరలివచ్చాయి మొదటి విగ్రహం శ్రీ రాంబట్ల దేవాలయం విగ్రహం నిమజ్జనం పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి టి జి వెంకటేష్ శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా నగర అధ్యక్షులు వేణు గోపాల్ రంగస్వామి మరియు సభ్యుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పోలీస్ మున్సిపల్ రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో పాటు మంటప నిర్వాహకులు భక్తులు స్వచ్ఛంద సంస్థలు మరియు సేవా కార్యకర్తల సమిష్టి కృషితో 45 వ నిమజ్జన మహోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా విజయవంతంగా నిర్వహించబడ్డాయి అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర ఘాట్ నందు నిమర్జన ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు వేల్పులగోపాల్ ధరణీష్ గౌడ్ బెస్త ఈరన్న రాఘవేంద్ర మాలతి అనిత రెడ్డి వీరమ్మ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గొసానపల్లెలో టీడీపీలోకి 50 కుటుంబాల చేరిక



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 23** డోన్ మండలంలోని గొసానపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మదనగోపాల్, మాజీ సర్పంచ్ మాధవస్వామితో పాటు దాదాపు 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగా పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. టీడీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. డోన్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డోన్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కోట్ల కుటుంబం నాయకత్వంపై ప్రజలు చూపుతున్న ఆదరణతో డోన్ నియోజకవర్గంలో టీడీపీకి ప్రజా మద్దతు మరింత పెరుగుతోందని పార్టీ నాయకులు తెలిపారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలి.

### కమిషనర్ ఎం. జయకృష్ణ.

తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధులను అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధుల నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ జయకృష్ణ అధ్యక్షతన ఆర్వో, ఏఆర్వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆర్వో, ఏఆర్వోల నియామకానికి ఆమోదం తెలిపిందన్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమైనదని తెలిపారు. ఆర్వో, ఏఆర్వోల పనితీరుపైనే ఎన్నికల విశ్వసనీయత ఆధారపడి ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారులు అందరికీ తగిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సీనియర్ అధికారులు తమ కింద పనిచేసే సిబ్బందికి సరైన మార్గదర్శకత్వం చేయాలని తెలిపారు. మొదటి విడతగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తాజా సూచనలతో అప్ డేట్ గా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, ఉప కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, ఏసిపి మూర్తి మరియు వివిధ విభాగాల అధికారులు ఆర్వోలు పాల్గొన్నారు



# ఐదేళ్లు మండలాన్ని దిగ్విజయంగా పాలించిన లాలం రమేష్

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి**

**ఆర్య వైశ్యులకు సముచిత స్థానం కల్పించడం అభినందనీయం: ఎంపీపీ**

**పార్టీలకు అతీతంగా రూ.కోట్లతో మండల అభివృద్ధి**



**వెలుగోడు, సెప్టెంబర్ 23 (నంది పత్రిక):** గడిచిన ఐదేళ్ల కాలంలో ఎలాంటి మచ్చ, అవినీతి లేకుండా వెలుగోడు మండల పరిషత్ పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఎంపీపీ లాలం రమేష్, ఎంపీటీసీల సేవలు అభినందనీయమని వైకాపా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కొనియాడారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పదవీ విరమణ చేస్తున్న ఎంపీపీ లాలం రమేష్ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిల్పా చక్రపాణి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ... తమ పాలనా కాలంలో అభివృద్ధి పనుల విషయంలో గానీ, నిధుల మంజూరులో గానీ ఎలాంటి రాజకీయ జోక్యానికి తావివ్వలేదని స్పష్టం చేశారు. రైతాంగం సంక్షేమమే ధ్యేయంగా గేట్ల మరమ్మతులకు రూ.1 లక్షతో పాటు, అబ్దుల్లాపురం, రేగడగూడూరు గ్రామాలలో పంటలను కాపాడేందుకు లక్షలాది రూపాయలు వెచ్చించి మోటార్ల ద్వారా సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వెలుగోడులో ఆసుపత్రి, సచివాలయాల నిర్మాణం, రైతు బజార్, షాదీఖానాల అభివృద్ధికి నిధులు కేటాయించామని, అలాగే దేవాలయాలకు, చర్చిలకు పూర్తి సహాయ సహకారాలు అందించామని తెలిపారు. కానీ, ప్రస్తుత పాలకులు పూర్తి చేసిన పనులకు కూడా నేటికీ బిల్లులు రాకుండా వేధింపులకు గురిచేయడం విచారకరమన్నారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట, అధికారం వచ్చాక మరో మాట మాట్లాడటం సరికాదని దుయ్యబట్టారు. రిజర్వాయర్‌లో 4 టి.ఎం.సి ల నీరు ఉన్నప్పుడు రైతాంగాన్ని ఆదుకోవాలని, ఇప్పటికైనా సాగునీరు అందించి రైతుల రుణం తీర్చుకోవాలని సూచించారు. కార్యకర్తలు మళ్లీ కష్టపడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధికి శిల్పా సోదరుల సహకారం మరువలేనిది: ఎంపీపీ లాలం రమేష్అనంతరం ఎంపీపీ లాలం రమేష్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఆర్య వైశ్యులకు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సముచిత స్థానం కల్పించి ఆదరించడం అభినందనీయమన్నారు. తన ఐదేళ్ల పదవీ కాలంలో మోత్కూరు, బోయరేవుల, గుంతకందాల, వెలుగోడు తదితర గ్రామాలలో తాగునీరు, సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు పార్టీలకు అతీతంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని తెలిపారు. తన విజయవంతమైన పాలనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్ రెడ్డి, ఇలియాస్ ఖాన్, ఎంపీటీసీలు శంకర్ నాయక్, చాంద్ భాష, చికెన్ బాబు, మాజీ సర్పంచ్ జైపాల్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నృత్యం లో ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం



**బనగానపల్లె సెప్టెంబర్ 23నందిపత్రిక** బనగానపల్లె లోని ఓన్ వే డాన్స్ స్టూడియో లో ఉత్తమ విద్యార్థులకు సత్కారం కార్యక్రమం జరిగింది. డాన్స్ మాస్టర్ ఏకే అనిల్ మాస్టర్ ఉత్తమ విద్యార్థులను సన్మానించారు. గత 8 ఏళ్లుగా క్రమశిక్షణతో డాన్స్ నేర్చుకుంటూ స్టూడియోకు సేవలందిస్తున్న కె. సుంకన్న కుమారులు జగన్, జగదీశ్, అలాగే గత 7 ఏళుగా శ్రమతో ప్రతిభ కనబరుస్తున్న ఓ. ఓబులేషు కుమార్తె హరితను ఘనంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అనిల్ మాస్టర్ ఆకాంక్షించారు. అలాగే నేను నాతోపాటు నా స్టూడెట్స్ ఈ స్థాయిలో ఎదిగారంటే బనగానపల్లె ప్రజల మద్దతు కాదు ప్రతి ఒక్కరి సహకారంతోనే మేము విజయవంతంగా ముందుకు వెళున్నామని చెప్పుకుంటున్నాను మండల స్థాయిలో మొదలైన మా ప్రయాణం నేడు జిల్లా రాష్ట్ర స్థాయిలలో మాకు గుర్తింపు వచ్చిందంటే కేవలం బనగానపల్లె ప్రజల ఆశీస్సులు అభిమానం ఆప్యాయత వల్లే మేము ఈ స్థాయిలో కార్యక్రమాలను చేపడుతున్నామని నేను మొదలుపెట్టిన ఈ ప్రయాణం నాతోనే ఆగకూడదు అనే ఉద్దేశంతో ఒన్ వే డ్యాన్స్ స్టూడియో ఏర్పాటు చేసి పిల్లల జీవితాలలో ఉన్న నైపుణ్యాన్ని ఇక్కడితోనే ఆగకూడదని ఉద్దేశంతో వారిలోని నైపుణ్యాన్ని బయటికి తీసుకురావాలని ఉద్దేశంతో ఈ వన్వే డాన్స్ స్టూడియోను నిర్మించి వారిని చైతన్యవంతులుగా చేయడమే నా లక్ష్యంగా ఉన్నానని ఇప్పటికీ రాష్ట్ర స్థాయిలోనే మా ఈవెంట్స్ చేశామని మీ అందరి ఆశీస్సులతో జాతీయస్థాయిలో ఈవెంట్స్ చేయగలిగే సత్తా మిలో రావాలని కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా అనిల్ మాస్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సుంకన్న, ఇంప ఇంపాక్ట్ సుభాహన్ ,నాని తదితరులు పాల్గొన్నారు.

## కడపలో డాక్టర్ షేక్ నజీముద్దీన్ జన్మదిన వేడుకలు..

**రక్తదాన శిబిరంలో పాల్గొన్న టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్ప శ్రీనివాసరెడ్డి.**




డాక్టర్ షేక్ నజీముద్దీన్ జన్మదిన వేడుకల సందర్భంగా కడప క్రిస్టియన్ లేన్‌లోని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో టీడీపీ జోనల్ కో–ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్ప శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ షేక్ నజీముద్దీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదానం చేస్తున్న యువతను పలకరించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టినరోజు సందర్భంగా రక్తదానం లాంటి ఉన్నతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆదర్శనీయమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి ప్రాణం పోసేందుకు యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ఎం. తారిఖ్, సయ్యద్ సోహైల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువత పాల్గొన్నారు.



# రూ. 1.11 కోట్ల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి ప్రస్థానం..

## నివేదిక వెల్లడించిన ఎంపీటీసీ రాయపాటి రవికుమార్!



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 23( నంది పత్రిక ):** పోరుమామిళ్ల మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియనున్న సందర్భంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , నియోజకవర్గ యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి , పోరుమామిళ్ల ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, ఎంపీటీసీలు రాజశేఖర్ తదితర ప్రజాప్రతినిధులను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , దేవసాని ఆదిత్య రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. పోరుమామిళ్ల మండల పరిధిలోని సంచర్ల, అక్కలరెడ్డిపల్లె పంచాయతీల్లో తమ పదవీకాలంలో చేపట్టిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఎంపీటీసీ రాయపాటి రవికుమార్ వివరంగా వెల్లడించారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కల్లూరి రమణా రెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, పంచాయతీ ఇంచార్జ్ మేరెడ్డి రామ్మోహన్ రెడ్డి గారి సహకారం తో వివిధ ప్రభుత్వ శాఖలు,ఎంపీడీఓ ,ఏ ఈ ఈ ద్వారా మండల పరిషత్ నిధులు ,డీమఫ్ నిధులు,ఎంపీ ల్యాడ్స్ మరియు జిల్లా పరిషత్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామని ఆయన పేర్కొన్నారు.

**చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనుల వివరాలు:**

**తాగునీటి సౌకర్యాలు:**

జిల్లా పరిషత్ సాధారణ నిధులతో రామేశ్వరం ఎస్సీ కాలనీలో నూతన బోర్, మోటార్ మరియు పైప్‌లైన్ నిర్మాణం. మండల పరిషత్ సాధారణ నిధులతో నాగలకుంట్ల బీసీ కాలనీలో కొత్త బోర్, మోటార్, పైప్‌లైన్ పనులు. అక్కలరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో రూ. 1 లక్షతో పైప్‌లైన్ మరియు ఇంటింటికీ కుళాయిల సౌకర్యం. అక్కలరెడ్డిపల్లె ఎస్టీ కాలనీలో రూ. 50 వేల మండల పరిషత్ నిధులతో వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ ఏర్పాటు.

**డ్రైనేజీలు & బ్రిడ్జిల నిర్మాణం:** డిఎంఎఫ్ ( డి ఎం ఎఫ్ ) టెండర్ వర్క్ నిధులు రూ. 35 లక్షలతో అక్కలరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు మరియు బ్రిడ్జిల నిర్మాణం.

రూ. 4 లక్షల మండల పరిషత్ నిధులతో నాగలకుంట్ల నుండి ఎస్సీ కాలనీ వరకు సీసీ డ్రైనేజ్. రూ. 4 లక్షలతో కృపానగర్ ఎస్సీ కాలనీలో సీసీ డ్రైనేజ్ నిర్మాణం.

అక్కలరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో రూ. 3 లక్షలతో ఆర్అర్ సీసీ డ్రైనేజ్ నిర్మాణం.

**రోడ్ల నిర్మాణం & రహదారుల సుందరీకరణ:** జిల్లా పరిషత్ సాధారణ నిధులు, ఎంపీ అవినాష్ రెడ్డి ఎంపీ ల్యాడ్స్ మరియు ఉపాధి హామీ ( ఎన్ ఆర్ ఇ జి ఎస్ ) నిధులు సుమారు రూ. 30 లక్షలతో కృపానగర్ ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే నిధులు రూ. 16 లక్షలతో అక్కలరెడ్డిపల్లె ఓసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం. మండల పరిషత్ మరియు (డి ఎం ఎఫ్ ) నిధులు రూ. 11 లక్షలతో వాసుదేవాపురం ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు. మండల పరిషత్ నిధులు రూ. 4 లక్షలతో జిల్లెళ్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం. కృపానగర్ నుండి అక్కలరెడ్డిపల్లె మెయిన్ రోడ్డు వరకు, వెంకటాపురం చెరువు కట్టపై రహదారికి అడ్డంగా ఉన్న కంపచెట్లను మండల పరిషత్ నిధులతో తొలగింపు.

**అంగన్‌వాడీ భవనం** జిల్లెళ్లలో రూ. 3 లక్షల మండల పరిషత్ నిధులతో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగింది.

గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి, ప్రణాళికాబద్ధంగా సుమారు రూ. 1.11 కోట్ల నిధులను సద్వినియోగం చేస్తూ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేశానని ఎం పీ టీ సీ రాయపాటి రవికుమార్ తెలిపారు.

## 49.9 కోట్లతో జరుగుతున్న అమృత్ 2.0 పనుల ప్రారంభోత్సవం.

**హాజరవుతున్న డోన్ ఎంఎల్ఏ కోట్ల.**



**బేతంచెర్ల సెప్టెంబర్ 23 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలో శుక్రవారం ( నేడే ) ఉదయం పదిన్నర గంటలకు డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వారి సమగ్ర అభివృద్ధిలో భాగంగా హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ ( హెచ్ఏఎం) విధానంలో 17 కోట్ల రూపాయలును, సిసి రోడ్డు, ఆఫీసు బిల్డింగ్, సెంట్రల్ లైటింగ్ మొదలగు వాటికి శంకుస్థాపననూ, అలాగే ప్రస్తుతం బేతంచెర్ల పట్టణంలో 5 కోట్ల 27 లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న 15 వ ఆర్థిక సంఘం నిధులు ఎస్. సి ఎస్. పి. మరియు ఎపియుఎఫ్ డిసి అభివృద్ధి పనులను 49 కోట్ల 9 లక్షల రూపాయలు నిధులతో జరుగుతున్న అమృత్ 2.0 పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ పాల్గొంటారని బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ డి. హరిప్రసాద్ బుధవారం తెలియ జేశారు. కనుక బేతంచెర్ల నగర పంచాయితీ చైర్ పర్సన్ సిహెచ్. చలం రెడ్డి తోపాటు, కౌన్సిల్ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజలు హాజరై,పాల్గొని,ఈ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయవలయునని కమీషనర్ హరిప్రసాద్ కోరారు.

# కేజీబీవీ పాఠశాల వద్ద ఆందోళన

**-తమ పిల్లల్ని తమతో పంపించాలని తల్లిదండ్రుల డిమాండ్**




**కొత్తపల్లి – నంది పత్రిక :** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న భవ్య (16) మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మిగిలిన విద్యార్థినిల తల్లిదండ్రులు బుధవారం సాయంత్రం ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలంటూ మరణించిన విద్యార్థిని కుటుంబ సభ్యులు, బంధువులు కేజీబీవీ పాఠశాల వద్ద నిరసన చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు వదిలిపెట్టమని, పాఠశాల మొత్తం సిబ్బంది మాకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మా బిడ్డ ఇలా చేసుకోవడానికి కారణమైన విద్యార్థులను పాఠశాల నుంచి బయటకు రావాలన్నారు. పాఠశాలలో ఉన్న తోటి విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని తమ పిల్లల్ని తమకు చూపాలంటూ, మాతో పంపించాలని, మాపిల్లలు ఇక్కడ ఉండలేరని డిమాండ్ చేశారు. పాఠశాల గేట్లను పగలగొట్టి మృతురాలి బంధువులు. తోటి విద్యార్థుల తల్లి,దండ్రులు లోపలికి వెళ్లారు. మరో గేటును పగలగొట్టడానికి ప్రయత్నించగా ఎస్ఐ జయ శేఖర్ విద్యార్థినిల తల్లిదండ్రులను, మృతురాలి కుటుంబ సభ్యులను నిలువరించి వారితో మాట్లాడి సర్ది చెప్పడంతో సమస్య సద్దుమనిగింది. అనంతరం పాఠశాల వద్దకు ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్, రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డిలు చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అయితే తల్లిదండ్రులు తమ పిల్లలు ఇక్కడ ఉండేందుకు భయాందోళన చెందుతున్నారని మాపిల్లలను మాతో పంపించాలని కోరగా చేసేది ఏమిలేక విద్యాశాఖ ఉన్నతాధికారులతో చర్చించి విద్యార్థులను తల్లిదండ్రులతో ఇళ్ళకు పంపించడంతో ప్రశాంత వాతావరణం నెలకొంది



# బేతంచెర్ల మండలంలో 1,346 పింఛన్ దరఖాస్తుల పరిశీలన.



రాష్ట్ర కూటమి ప్రభుత్వం హయాంలో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొన సాగుతోందని బేతంచెర్ల మండల అభివృద్ధి అధికారి ఎం.ఫజుల్ రహిమాన్ బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. బేతంచెర్ల మండల పరిధిలో వివిధ కేటగిరీలకు సంబంధించి మొత్తం 13 వందల 46 పింఛన్ దరఖాస్తులు అందాయని తెలిపారు వాటిలో వృద్ధాప్య పింఛన్లు (ఓఎపి) 5 వందల 82, వితంతు పింఛన్లు 3వందల 7, దివ్యాంగుల పింఛన్లు 1వంద,డప్పు కళాకారుల పింఛన్లు 1వంద 41, చెప్పుల కుట్టేవారి పింఛన్లు 2వందల 6, ఒంటరి మహిళల పింఛన్లు 8, ట్రాన్స్‌జెండర్ పింఛన్లు 2 ఉన్నాయని తెలియ జేశారు. ఈ దరఖాస్తులను ఎంపీడీవో ఎం.ఫజుల్ రహిమాన్ పరిశీలించారు. దరఖాస్తు దారుల అర్హతలు, సంబంధిత వివరాలను పరిశీలించి తదుపరి చర్యల నిమిత్తం ఉన్న తాధికారులకు నివేదిక పంపినట్లు అధికారులు తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పింఛన్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ప్రజల ఆశీర్వాదం మన వైపే స్థానిక పోరుకు సిద్ధం కండి.. మాజీ ఎమ్మెల్యే



**అవుకుసెప్టెంబర్ 23నందిపత్రిక** ప్రజల ఆశీర్వాదం, మద్దతు వైయస్సార్ పార్టీ కే ఉన్నాయి. మీరంతా స్థానిక పోరుకు సిద్ధంగా ఉండాలని మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారము అవుకు మండల కేంద్రంలోని వైఎస్సార్సీపీ కార్యాలయం నందు మండల స్థాయి వైఎస్సార్సీపీ కార్యకర్తల సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వాహంచారు. సమావేశంలో అవుకు మండల ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర ఈసి డబ్ల్యూ మెంబర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలోని చిన్న చిన్న విభేదాలు ప్రక్కన పెట్టీ వైఎస్సార్సీపీ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అధికారాన్ని అడ్డుపెట్టుకొని స్థానిక ఎన్నికల్లో గెలవాలని చూస్తున కూటమి ప్రభుత్వ నాయకులకు ప్రజా వ్యతిరేకిత తెలియజేసేలా ఉండాలన్నారు. ప్రజల ఆశీర్వాదం,కార్యకర్తల మనోబలంతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అవుకు మండలానికి 38 సంవత్సరాల పాటు మండల పరిషత్ అధ్యక్ష పదవిని అందుకొని ప్రజా సేవకు అంకితం అయిన చల్లా రాజశేఖర్ రెడ్డి ని మాజీ శాసన సభ్యులు శాలువ కప్పి గజ మాలతో సత్కరించారు. అవుకు మండల పరిషత్ సభ్యులను, పదవి కాలం ముగిసిన మాజీ సర్పంచ్ లను శాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. అవుకు రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు 2,500 ఎకరాల పొలాలకు సాగునీరు అందించలేని దండగ ప్రభుత్వం అని చుట్టపు చూపుగా నీరు అందించి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ,అవుకు మాజీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్ర రెడ్డి ,వైఎస్సార్సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి కునుకుంట్ల రామన్న తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**బనగానపల్లె సెప్టెంబర్ 23నంది పత్రిక** జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని కొండపేట పెద్ద పీర్ల చావిడి వద్ద బుధవారం హంసానంద సరస్వతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె ఆయుర్వేదిక్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. శిబిరానికి హాజరైన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించారు. ఆయా సమస్యలకు అనుగుణంగా వైద్యుల సూచనలు, ఆయుర్వేద చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేద వైద్య విధానం ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రజలు ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి - కమిషనర్ ఎం.జయకృష్ణ.

**హెల్ప్ లైన్ నంబర్లు. 0877-2256766, 9000822909**



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** వర్షాల నేపథ్యంలో నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఆదేశించారు. వర్షాల వలన నగరంలో ప్రజలకు ఇబ్బందులు వస్తే హెల్ప్ లైన్ నంబర్లు. 0877–2256766, 9000822909 సంప్రదించాలని తెలిపారు. నగరంలోని అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు పంపింగ్ చేయాలని సూచించారు. మ్యాన్ హోల్స్ వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. . వర్షాల కారణంగా ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, కాలువల్లో వర్షపు నీటితో పాటు వచ్చిన చెత్త, మట్టిని తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. నగరపాలక సంస్థలో 24 గంటలు కంట్రోల్ రూం పనిచేయాలని, వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా హెల్ప్ లైన్ నంబర్లు 0877–2256766, 9000822909లి సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

## ఘనంగా శ్రీనివాస స్వామి కళ్యాణం.. గ్రామోత్సవంలో శ్రీనివాస స్వామి



**చాగలమర్రి సెప్టెంబర్ 23 నంది పత్రిక** మండల పరిధిలోని మూడు రాళ్లపల్లి గ్రామంలో బుధవారం శ్రావణ నక్షత్రం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేతంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి అనిల్ కుమార్ శర్మ, వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణానికి విశిష్ట దాతలుగా డాక్టర్ పులి శ్రీలత రెడ్డి, కుటుంబ సభ్యులకు శాలువాగప్పి పూలమాలలు వేసి గ్రామస్తులు సత్కరించారు. ఆలయంలో పల్లకి సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కడప జిల్లా ఆర్కట వేముల భజన బృందం చే భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులి చిన్న ఓబుల్ రెడ్డి, పద్మావతి, విజయమ్మ, వందనా రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కొత్త రామచంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ బరిలో ఆటోనగర్ జాకీర్..?

**ఆటోనగర్ నుంచి 'చైర్మన్ రేసు'లోకి జాకీర్..!**

**సౌమ్యతే ఆయుధం..స్నేహ సంబంధాలే బలం..!**

**టీడీపీ కుటుంబ నేపథ్యం..ఫరూక్‌తో సన్నిహిత అనుబంధం..**

**మున్సిపల్ పీఠం కోసం పార్టీలో ఆసక్తికర సమీకరణాలు..!!**

**మంత్రి ఫరూక్ ఆశీస్సుల కోసం ఎదురుచూపు.**

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్23(నంది పత్రిక):–** నంద్యాల మున్సిపల్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్దీ చైర్మన్ పీఠాన్ని ఆశిస్తున్న వారి పేర్లు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయి.ఈ క్రమంలో ఆటోనగర్ జాకీర్ పేరు రాజకీయ వర్గాల్లో ప్రత్యేకంగా వినిపిస్తోంది. సౌమ్యుడు..స్నేహశీలి..మృదు స్వభావి..అందరినీ కలుపుకుపోయే వ్యక్తిగా గుర్తింపు పొందిన జాకీర్ మున్సిపల్ చైర్మన్ రేసులో ఉన్నారన్న ప్రచారం నంద్యాలలో ఆసక్తిని రేపుతోంది.

**..'ఆటోనగర్' నుంచి మున్సిపల్ పీఠం వైపు..!!** ఆటోనగర్‌తో పాటు నంద్యాల పట్టణంలోని వివిధ వర్గాలతో జాకీర్‌కు ఉన్న పరిచయాలు ఆయనకు రాజకీయంగా కలిసొచ్చే అంశంగా ఆయన అనుచరులు చెబుతున్నారు.ఎవరినీ దూరం చేసుకోకుండా..అందరితో స్నేహపూర్వకంగా వ్యవహరించే స్వభావం జాకీర్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. రాజకీయాల్లో దూకుడుకంటే సమన్వయం..ప్రత్యర్థిత్వం కంటే స్నేహం..వ్యక్తిగత విమర్శల కంటే అందరినీ కలుపుకుపోవడం తనదైన శైలిగా జాకీర్ వ్యవహరిస్తారని అనుచరులు చెబుతున్నారు.

**టీడీపీతో కుటుంబానికి పాత అనుబంధం..!!** జాకీర్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీతో ఉన్న అనుబంధం పాతదేనని ఆయన వర్గీయులు చెబుతున్నారు.కుటుంబం మొదటి నుంచీ టీడీపీకి అండగా నిలిచిందని,పార్టీ కష్టకాలంలోనూ తమ వంతు సహకారం అందించిందని పేర్కొంటున్నారు. ఈ కుటుంబ నేపథ్యం ప్రస్తుతం జాకీర్ రాజకీయ ప్రస్థానానికి ప్రధాన బలంగా మారుతోందనే చర్చ జరుగుతోంది.వ్యక్తిగతంగా జాకీర్‌కు ఉన్న పరిచయాలతో పాటు కుటుంబానికి ఉన్న రాజకీయ సంబంధాలు కూడా ఆయనకు కలిసి వచ్చే అంశాలుగా భావిస్తున్నారు.

**ఫరూక్‌తో సన్నిహిత సంబంధాలు..!!** నంద్యాల రాజకీయాల్లో సీనియర్ నేతగా ఉన్న రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డీ ఫరూక్‌తో జాకీర్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆయన అనుచరులు చెబుతున్నారు.ఫరూక్ వెంట నడిచే నాయకుల్లో జాకీర్ ఒకరని,ఆయనకు నమ్మకమైన వ్యక్తిగా, నమ్మిన బంటుగా, పెద్దాయన మంత్రి ఫరూక్ అడుగుజాడల్లో నడిచే వ్యక్తిగా గుర్తింపు ఉందని వర్గీయులు పేర్కొంటున్నారు. పెద్దాయన మంత్రి ఫరూక్ గారి ఆశీస్సుల కోసం ఆటోనగర్ జాకీర్ ఎదురుచూస్తున్నట్టుగా ఆయన వర్గీయుల నుంచి తెలుస్తోంది. మంత్రి పార్క్ సర్వలే ఆటోనగర్ జాకిర్ కూడా సౌమ్యుడుగా ఉంటూ నంద్యాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని జాకీర్ చెప్పినట్టుగా సమాచారం. అయితే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం మరియు మంత్రి ఫరూక్ నిర్ణయం పై ఆధారపడడంతో ఆయన ఆశీస్సుల కోసం ఆటోనగర్ జాకీర్ వేచి చేస్తున్నారు.

**..పార్టీ మారినా..బంధాలు మారలేదన్న చర్చ..!!** రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గతంలో జాకీర్ వేరే రాజకీయ పార్టీలోకి వెళ్లిన సందర్భం ఉన్నప్పటికీ..ఆయన కుటుంబానికి టీడీపీతో ఉన్న అనుబంధం మాత్రం కొనసాగిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. రాజకీయాల్లో పరిస్థితులు మారడం సహజమే అయినా..వ్యక్తిగత పరిచయాలు,కుటుంబ సంబంధాలు, స్నేహబంధాలు కొనసాగుతాయని జాకీర్ వర్గం పేర్కొంటోంది.ప్రస్తుతం మళ్లీ టీడీపీ రాజకీయ పరిణామాల్లో జాకీర్ పేరు వినిపిస్తుండటంతో స్థానికంగా చర్చ మొదలైంది. జిల్లాలోని ఎంపీ మరియు ఎమ్మెల్యేలతో పాటు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులతో మరియు పాత్రికేయులతో మంచి సంబంధాలు ఉండడం కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు.

**..'అందరివాడి'గా ముద్ర పడుతుందా..??** మున్సిపల్ రాజకీయాల్లో కేవలం పార్టీ బలం మాత్రమే కాకుండా వ్యక్తిగత పరిచయాలు,వార్డు స్థాయి సంబంధాలు,వివిధ సామాజిక వర్గాలతో సమన్వయం కీలకంగా మారుతుంటాయి.ఈ విషయంలో జాకీర్‌కు ఉన్న స్నేహ సంబంధాలు ఉపయోగపడతాయని ఆయన వర్గీయులు భావిస్తున్నారు. ప్రత్యేకంగా యువత,వ్యాపార వర్గాలు,ఆటోనగర్ పరిధిలోని ప్రజలు,పార్టీ కార్యకర్తలతో జాకీర్‌కు ఉన్న పరిచయాలు ఆయనకు రాజకీయంగా బలంగా మారవచ్చన్న చర్చ సాగుతోంది.

**.చైర్మన్ పీఠం..ఆశావహుల చూపు..!!** నంద్యాల మున్సిపల్ చైర్మన్ పదవి కోసం పలువురు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో..జాకీర్ పేరు తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఎవరి వైపు పార్టీ నాయకత్వం మొగ్గు చూపుతుంది..?? ఎలాంటి రాజకీయ సమీకరణాలు చోటుచేసుకుంటాయి..?? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జాకీర్ మాత్రం తనకు ఉన్న వ్యక్తిగత పరిచయాలను రాజకీయ బలంగా మార్చుకుంటూ ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్లు ఆయన వర్గీయుల ప్రచారం.

**..సౌమ్యంగా కనిపించినా..గురి మాత్రం మున్సిపల్ పీఠంపైనే..!!** నంద్యాల మున్సిపల్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేస్తున్న వేళ..ఆటోనగర్ జాకీర్ పేరు చర్చకు రావడం ఆసక్తికర పరిణామంగా మారింది.కుటుంబ రాజకీయ నేపథ్యం,పార్టీ సీనియర్లతో పరిచయాలు,ముఖ్యంగా ఫరూక్‌తో ఉన్న సాన్నిహిత్యం,వ్యక్తిగతంగా అందరినీ కలుపుకుపోయే స్వభావం..ఇవన్నీ కలిస్తే జాకీర్ రాజకీయంగా కీలక పాత్ర పోషించే అవకాశాలపై ఆయన అనుచరుల్లో ఆశలు పెరుగుతున్నాయి. చివరకు మున్సిపల్ పీఠం ఎవరిని వరిస్తుందన్నది పక్కన పెడితే..ప్రస్తుతం నంద్యాల రాజకీయ చర్చల్లో 'ఆటోనగర్ జాకీర్' పేరు మాత్రం గట్టిగానే వినిపిస్తోంది భవిష్యత్తులో ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

## ప్రైవేటు పాఠశాల విద్యార్థి అనుమానాస్పద మృతి

### విద్యార్థి కుటుంబ సభ్యుల ఆందోళనతో పాఠశాల వద్ద ఉద్రిక్తత



**అవుకు సెప్టెంబర్ 23 నంది పత్రిక** అవుకు మండల కేంద్రం లోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్న నిఖిల్ అనే విద్యార్థి అనుమానాస్పద రీతిలో మృతిచేందడం తీవ్ర కలకలం రేపింది.బుధవారం అవుకు బస్ స్టాండ్ వద్ద శవమై పడివున్న విద్యార్థి నిఖిల్ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు బంధువులు కోపోద్రిక్తులయి మృతికి కారణాలు తెలిపాలని పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తుండగా పాఠశాల యాజమాన్యాము బంధువుల మధ్య ఉద్రిక్త వాతావరణము నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల హాస్టల్ లో ఉంటున్న నిఖిల్ తో పాటు మరో ముగ్గురు విద్యార్థులు మంగళవారం రాత్రి బయటకు వెళ్లినట్లు సమాచారం మాకు తెలిసిందని అయితే బయటికి వెళ్ళి శవమై ఉండడంతో తమ పిల్లవాడి మృతికి స్కూల్ యాజమాన్యం భాద్యత వహించాలని ఆందోళన చేస్తుండగా అదే సమయానికి అవుకు లో ఉన్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి విషయాన్ని తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్లి మృతి చెందిన నిఖిల్ తల్లి తండ్రులను పరామర్శించారు.

## ఆర్ కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో 9వ రాష్ట్ర మాసం కార్యక్రమం

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 నంది పత్రిక** అంగన్వాడి కేంద్రం నందు 9 రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం బుధవారం నాడు ఆళ్లగడ్డ మండలం ఆర్ కృష్ణాపురం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అంగనవాడి సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె



మాట్లాడుతూ పోషణ అంటే మన శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు ప్రోటీన్లు పిండి పదార్థాలు విటమిన్లు మినరల్స్ అన్ని కూడా సమపాలలో అందినప్పుడే పోషక ఆహారం మన శరీరానికి అందుతుంది లేకపోతే లోప పోషణ ఏర్పడి తద్వారా బలహీనమై వ్యాధులను ఎదుర్కొనే శక్తి తగ్గిపోతుంది తొందరగా రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా ప్రతిరోజు ఏదో ఆకలి తీరాలి అని కడుపు నిండాలని ఆహారం తినకుండా ప్రతిరోజు ఎన్ని రకాల పోషకాలు మన శరీరానికి అందుతున్నాయా అని ఆలోచనతో మన ప్రతిరోజు తినే ఆహారం అలవాట్లలో మార్పులు చేసుకోవాలి అన్ని రకాల ఆకుకూరలు తినడం ద్వారా మంచి పోషకాలు శరీరానికి అందుతాయి గర్భవతిగా ఉన్నప్పటి నుంచే అన్ని రకాల ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు తినడం ద్వారా మంచి పోషణ లభించి తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు పుట్టబోయే బిడ్డ కూడా పోషణ లోపం లేకుండా జన్మిస్తారని వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## కడప క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్.. ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి.

కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్ప మాధవి రెడ్డి 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు.నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను విన్నవించుకోగా.. ఆమె స్వయంగా వారి వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ పరిష్కారం చూపాలంటూ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. క్యాంప్ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. అర్జీదారుల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షిస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



### -లైక్ సిస్టర్ వివాదంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తం

**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలం కేంద్రంలోని కేజేబీవి పాఠశాలలో విషాద ఘటన చోటు చేసుకుంది.పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరు ఎంపీసీ చదువుతున్న భవ్య అనే విద్యార్థిని బాత్రూంలో పినయిల్ త్రాగి ఆత్యహత్యకు పాల్పడింది. కాగా బందువులు విద్యార్థిని ఆత్మహత్యపై పలు ఆరోపణలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు, బంధువుల వివరాల మేరకు.. కొత్తపల్లి మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన



బోయ తలారి రాజు, జయలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె బోయ ఎం. భవ్య (16) కొత్తపల్లిలోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది ఏమైందో తెలియదు కాని తెల్లవారుజామున భవ్య స్నానాల గదిలోనే ఫినాయిల్ తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది గమనించిన తోటి విద్యార్థినులు కెజీబీవీ. సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే సిబ్బంది అపస్మారక స్థితిలో ఉన్న విద్యార్థినిని మొదట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు అక్కడ ప్రాథమిక చికిత్స అందించి ఆత్మకూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే అప్పటికే విద్యార్థిని మృతి చెంచినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ రెడ్డి సిబ్బందితో కలసి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతి చెందిన విద్యార్థిని దగ్గర లభించిన సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆదేవిధంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట శివ కొత్తపల్లి డిప్యూటీ తహసీల్దార్ అరుణతో కలసి కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలను పరిశీలించారు. విద్యార్థిని మృతిపై సిబ్బందిని, తోటి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. లైక్ సిస్టర్స్ అనే నినాదంతో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడేలా మరో విద్యార్థిని చేసిందని బంధువులు ఆరోపిస్తున్నారు. ముద్దు ముద్దుగా పెంచుకున్న కుమార్తె ఉన్నత చదువులు చదివి భవిష్యత్తును తీర్చి దిద్దుకుంటుందని ఆశ పడిన తల్లిదండ్రులకు గుండె పగిలే వార్త తెలిసింది. అయితే ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్యం తమకు వెంటనే తెలియజేయకుండా నిర్లక్ష్యం వహించిందని, తమ బిడ్డ ప్రాణాలు పోయే వరకు వచ్చిన సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు కన్నిరుమున్నీ రవుతూ ఆరోపిస్తున్నారు. కెజీబీవీ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యము, విదూలపట్లా నిబద్ధత లేకపోవడమే ఇందుకు కరనమని స్థానికులు ఆవేదన వ్యక్తం.. చేస్తున్నారు. ఆత్మకూరు డీఎస్పీ రాసుంజినాయక్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థిని భవ్య రాసిన సూసైడ్ నోట్ కు స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై



కట్టుదిట్టమైన విచారణ జరుపుతున్నామని స్పష్టం చేశారు. అత్యహత్యకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాదితురాలికి న్యాయం చేస్తామన్నారు. విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు భావోద్వేగానికి లోనై క్షికమైన అవేశానికి లోనై జీవితలను నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థులు కేవలం చదువుపై మాత్రమే దృష్టిపెట్టాలని ఇతర విషయాలపై దృష్టి పెట్టి ప్రాణాల మీదికి తీసుకుకుడచ్చుకోవద్దన్నారు. వీరివెంట కొత్తపల్లి ఎస్ఐ జయ శేఖర్ ఆత్మకూరు ఎస్ఐ నారాయణ రెడ్డి మండల అధికారులు వున్నారు



## నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరావేద్దాం ...!మాజీ ఎమ్మెల్యేశిల్పారవిచంద్రకిశోర్ రెడ్డి పిలుపు

**నంద్యాల సిటీ బ్యూరో 23 ( నంది పత్రిక )**నంద్యాల స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ భాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 23న నంద్యాల అన్నపూర్ణ ఫంక్షన్ హాల్



నందు జరిగిన 1 వార్డు నుండి 28 వార్డుల కు పార్టీ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు.నంద్యాల గడ్డపై మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు."నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తే నంద్యాల గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయం" అని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అమృతరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిరుపతి, వైసిపి రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర ఎస్టీ సెల్ సభ్యులు ఆంజనేయులు,రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా సెక్రెటరీ దేవనగర్ భాష, నంద్యాల అసెంబ్లీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, భారతి కాలేజ్ చైర్మన్ నాగేశ్వరరావు, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, నంద్యాల అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు హుస్సేనమ్మ,మాజీ కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి, రహమతుల్లా, పార్థుడు,భాస్కర్, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, సాయిరాం రెడ్డి, మేసా చంద్రశేఖర్, శ్రీరాములు, ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ దేశం సుధాకర్ రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్లు మునయ్య,సాదిక్ బాషా,సమద్,అరిఫ్ నాయక్,గౌస్,చాంద్ బీ,కలం భాషా,తమీమ్,దండె సుధాకర్, జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ సెక్రటరీ శివ నాగిరెడ్డి, గోపాల్ రెడ్డి, నిరవాటి రవికుమార్, గన్ని కరీం, దండే శ్రీను, కాల్వ నాగరాజు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# బయోచార్‌తో భూసార పరిరక్షణకు ప్రాధాన్యత

**పంట అవశేషాలను సద్వినియోగం చేసుకుని రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**నంద్యాల జిల్లాలో తొలిసారిగా పైలట్ ప్రాజెక్టుకు కార్యాచరణ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 23(నంది పత్రిక):–** భూసార పరిరక్షణతో పాటు పంట అవశేషాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు బయోచార్ వినియోగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. నంద్యాల జిల్లాలో ఈ తరహా కార్యక్రమాన్ని తొలిసారిగా చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆమె అధికారులను, సంబంధిత కోర్ టీమ్ సభ్యులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో బయోచార్ వినియోగం, భూసార పరిరక్షణ, పంట అవశేషాల సద్వినియోగంపై సంబంధిత కోర్ టీమ్‌తో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా బయోచార్ తయారీ విధానం, వ్యవసాయ భూముల్లో దాని వినియోగం, రైతులకు కలిగే ప్రయోజనాలపై సమగ్రంగా చర్చించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణంలోకి కార్బన్ ఉద్గారాలు పెరిగే అవకాశం ఉన్నందున, వాటిని సద్వినియోగం చేసుకునే ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. కోంటికి' (కొంటికి) వంటి పరికరాలను ఉపయోగించి ఆక్సిజన్ పరిమిత పరిస్థితుల్లో పంట అవశేషాలను ప్రాసెస్ చేసి బయోచార్‌గా మార్చే విధానాన్ని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. బయోచార్‌ను తగిన మోతాదులో సేంద్రియ ఎరువులతో కలిపి వ్యవసాయ భూముల్లో వినియోగించడం ద్వారా నేల నాణ్యత, సేంద్రియ పదార్థాల స్థాయిని మెరుగుపరిచే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. భూసార పరిరక్షణతో పాటు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల జిల్లాలో తొలిసారిగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించి, దాని ఫలితాలను శాస్త్రీయంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఫోర్ రెడ్డి ఫౌండేషన్, క్లైమిత్ర అండ్ సర్కులారిటీ బయో తరఫున జిల్లావ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు రూపొందించాల్సిన ప్రతిపాదనలను వారం రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కోర్ టీమ్ సభ్యులు అందించే సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని, రాబోయే 3 నుంచి 6 నెలల్లో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాన్ని అమలు చేసి, దాని ఫలితాలను అంచనా వేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. బయోచార్ నేలలో కార్బన్‌ను స్థిరీకరించడంతో పాటు దీర్ఘకాలికంగా నేల నాణ్యతను మెరుగుపరిచే సామర్థ్యం కలిగి ఉందని వివిధ అధ్యయనాలు సూచిస్తున్న నేపథ్యంలో, నంద్యాల జిల్లాలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా దీని వినియోగ సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక ప్రాజెక్టుగా కాకుండా పంట అవశేషాల నిర్వహణ, భూసార పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణను అనుసంధానించే సమగ్ర చర్యగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత కంపెనీల ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, అంకిత శర్మ, రవిచంద్ర, నాబార్డ్ ఏజీఎం కార్తికేయ, ఎల్డియం అయ్యప్ప రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ సన్మానం

**ఎమ్మిగనూరు, నంది పత్రిక సెప్టెంబర్ 23**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర జజుజ సభ్యులు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మిగనూరు మండల పరిషత్ పాలకవర్గంలో ప్రజాప్రతినిధులుగా సేవలందించిన వారికి పదవి కాలం ముగిసిన సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీపీలు, జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి స్వగృహానికి చేరుకుని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఎమ్మిగనూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బనవాసి బసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మండల నాయకులు రాజీవ్ రెడ్డి ని, బనవాసి బసి రెడ్డి గారిని ఘనంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి, పూలమాలలతో గౌరవించారు.

**చెన్నకేశవ రెడ్డి సేవలను కొనియాడిన ఎంపీపీ కేశన్న** ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మండల ఎంపీపీ గొల్ల కేశన్న మాట్లాడుతూ, తనకు ఎలాంటి రాజకీయ అనుభవం లేని సమయంలో తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించి, ఒక నాయకుడిగా, మండల అధ్యక్షుడిగా తీర్చిదిద్దిన మహానాయకుడు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి అని పేర్కొన్నారు. ఆయనకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, ఆయా గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను నాయకుల ద్వారా ముందుకు తీసుకెళ్లిన ఘనత చెన్నకేశవ రెడ్డి దేనన్నారు. ఆయన నాయకత్వంలో మండలంలో రోడ్లు, సచివాలయ భవనాలు, ఆర్బీకేలు, హెల్త్ సెంటర్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయని తెలిపారు.అదేవిధంగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మండలంలోని ప్రతి నాయకుడిని కలుపుకుని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేశారని కేశన్న గుర్తుచేశారు. "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని సందర్శించి, సచివాలయ పరిధిలో అవసరమైన సీసీ రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు, ఎంపీటీసీలు చెన్నకేశవ రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారు చూపిన బాటలో నడుస్తామని తెలిపారు. తమకు కల్పించిన అవకాశాన్ని భవిష్యత్తులోనూ ప్రజాసేవకు వినియోగించుకునేందుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉంటామని ఎంపీపీ కేశన్న స్పష్టం చేశారు.

**ప్రజాప్రతినిధుల సేవలకు అభినందనలు** గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో, అలాగే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి గారి నాయకత్వంలో మండల పరిషత్ పాలకవర్గంలో ఎన్నికై ప్రజలకు సేవలందించిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులకు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవీకాలం ముగిసినా ప్రజలతో ఉన్న అనుబంధం, ప్రజా సమస్యలపై వారి చొరవ, పార్టీ పట్ల వారి సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.

**ప్రజాసేవకు పదవులతో సంబంధం లేదు బనవాసి బసి రెడ్డి** రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బనవాసి బసి రెడ్డి మాట్లాడుతూ, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తమ పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రజలచే ఎన్నికై పదవుల్లో కొనసాగిన ప్రతి ప్రజాప్రతినిధి తన బాధ్యతలను నిర్వర్తించడం ప్రశంసనీయమని తెలిపారు. "పదవులు శాశ్వతం కాదు.. ప్రజలతో ఏర్పడిన సంబంధాలు, ప్రజల కోసం చేసిన సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయి" అని బసి రెడ్డి పేర్కొన్నారు. ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రతినిధులు గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేశారని తెలిపారు. పదవీకాలంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి ప్రజాప్రతినిధిని అభినందించారు.పదవీకాలం ముగిసినప్పటికీ పార్టీకి, ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజాసేవను కొనసాగించాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న అధికారులు**

**ఆయుర్వేదం మన సంప్రదాయ వైద్య విజ్ఞానంలో ముఖ్యమైన భాగశీ**

**ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**సాంప్రదాయ ఆయుర్వేద వైద్య విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**

**ప్రతి ఒక్కరు ఒత్తిడిని జయించి విశ్రాంతి తీసుకోవడం, సమయానికి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలి : జిల్లా ఆయుష్ అధికారి యశోద**

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 23(నంది పత్రిక):**– ఆయుర్వేదం మన సంప్రదాయ వైద్య విజ్ఞానంలో ముఖ్యమైన భాగశీ అని సాంప్రదాయ ఆయుర్వేద వైద్య విధానాలపై ప్రతి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యుల సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోనే పి జి ఆర్ ఎస్ హాలు నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం బుధవారం జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హెచ్ బి , బోన్ డేన్సిటీ వంటి తదితర టెస్టులు చేయించుకున్న అనంతరం వైద్యులు జిల్లా కలెక్టర్ కు మందులు అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయుర్వేదం, ఆయుష్ వైద్య విధానాల ప్రాధాన్యతను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లైఫ్ సైన్స్ విద్యార్థిగా డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న సమయంలో బోటనీ, మెడిసిన్ తదితర సబ్జెక్టుల ద్వారా ఆయుర్వేదం, నేచురోపతి, హోమియోపతి, యునాని, సిద్ధ వంటి వివిధ వైద్య విధానాల గురించి తెలుసుకున్నానని తెలిపారు. ఆయుర్వేదం మన సంప్రదాయ వైద్య విజ్ఞానంలో ముఖ్యమైన భాగమని తెలిపారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఉద్యోగులు ఎక్కువ సమయం కార్యాలయాల్లో కూర్చుని పనిచేయడం, సుదీర్ఘ గంటల పాటు పనిచేయడం, వేళకు ఆహారం తీసుకోకపోవడం, రాత్రి వేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండటం వంటి అలవాట్ల వల్ల నడుము నొప్పి, డిస్క్ సంబంధిత సమస్యలు, జుట్టు రాలడం, గొంతు సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు.

తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, నడుము మరియు డిస్క్ సంబంధిత సమస్యల ఉపశమనానికి డాక్టర్ యశోధర సూచించిన కర్పూర తైలం ఉపయోగించడం ద్వారా ప్రయోజనం పొందినట్లు తెలిపారు. అలాగే నిద్రకు సంబంధించిన ఇబ్బందులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యల విషయంలో ఆయుర్వేద వైద్యుల సలహా మేరకు అశ్వగంధ చూర్ణం ఉపయోగించారని తెలిపారు.పసుపు, ఉసిరి వంటి సహజ పదార్థాలకు ఆయుర్వేదంలో ఉన్న ప్రాధాన్యతను జిల్లా కలెక్టర్ వివరించారు. గొంతు సంబంధిత సమస్యలకు సీతోఫలాది చూర్ణం వంటి ఆయుర్వేద ఔషధాలను వైద్యుల సలహాతో వినియోగించడం ద్వారా ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే స్వయంగా టాబ్లెట్లు తీసుకోవడం, అవసరం లేకపోయినా అధిక మొత్తంలో మందులు కొనుగోలు చేసి సగం ఉపయోగించి వృథా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యులను సంప్రదించి, అవసరమైన చికిత్స మేరకు మాత్రమే తీసుకోవాలని తెలిపారు.ఆయుర్వేదం సహా వివిధ వైద్య విధానాలను వైద్యుల సూచనల మేరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు కుటుంబ సమేతంగా ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యుల సలహాలు, అవసరమైన ఔషధాలను ఉచితంగా పొంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ధన్వంతరి యంత్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా ఆయుష్ అధికారి మాట్లాడుతూ..వయస్సు పెరుగుతున్న కొద్దీ



జీవనశైలి, ఒత్తిడి, హార్మోన్లలో వచ్చే మార్పుల కారణంగా ఎముకల సాంద్రత తగ్గే అవకాశం ఉంటుందని, నడుము, మెడ, మోకాళ్ల నొప్పులు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. వయస్సునునియంత్రించలేక పోయినా, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రాచీన ఆయుర్వేదంలో ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఆహారంతో పాటు సామాజిక ప్రవర్తన, ఒత్తిడి లేని జీవనం, పెద్దల సలహాలను పాటించడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రతి పనిని ఇష్టపడి, సానుకూల దృక్పథంతో స్వీకరించినప్పుడు మానసిక ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఒత్తిడిని నియంత్రించుకోవడం, తగిన విశ్రాంతి తీసుకోవడం, సమయానికి ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి వచ్చే వారిలో నడుము,మెడ, మోకాళ్ల వంటి కీళ్ల నొప్పులు, మధుమేహ సమస్యలతో వస్తున్నట్లు వైద్యుల పరిశీలనలో వెల్లడైందని తెలిపారు. ఆయుర్వేద వైద్య విధానంలో ఆరోగ్య పరిరక్షణకు, వ్యక్తి శారీరక పరిస్థితికి అనుగుణంగా చికిత్సా విధానాలను అనుసరిస్తారని వైద్యులు నొప్పులు లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు స్వయంగా మందులు వినియోగించకుండా అర్హత కలిగిన వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు చికిత్స పొందాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఆయుర్వేదంలో వినియోగించే ప్రత్యేక తైలాలు, ఇతర చికిత్సా విధానాలను వైద్యుల సలహాతో మాత్రమే ఉపయోగించుకోవాలని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నందు నాడీ పరీక్ష , బోన్ మినరల్ డేన్సిటీ , హెచ్ బి తదితర టెస్టులు చేయించుకున్న వారిని వైద్యుల సలహా మేరకు ప్రతి ఒక్కరికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆయుర్వేద, హోమియో వైద్యులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 05-7 ఏళ్లు మరియు 15-17 సంవత్సరములు విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరి

**ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశాలు**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** జిల్లాలోని పాఠశాలలు మరియు కాలేజీలలో చదువుతున్న 5 నుండి 7 సంవత్సరాల మరియు 15 నుండి 17 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరికీ మరియు 0నుండి 5 సంవత్సరముల పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో విద్యాశాఖ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, మరియు ఆధార్ ప్రాధికార సంస్థ అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,** విద్యార్థులు తమ ఆధార్ కార్డులో బయోమెట్రిక్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు తల్లికి వందనం, మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచి పోకుండా ఉండటానికి ఈ అప్‌డేట్ అత్యంత అవసరం ,భవిష్యత్తులో విద్యార్థులు రాసే బోర్డు పరీక్షలు, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలు ,మరియు కాలేజీ అడ్మిషన్ల సమయంలో ఎలాంటి బయోమెట్రిక్ ప్రామాణీకరణ సమస్యలు రాకుండా ఇది ఉపయోగపడుతుంది అన్నారు. పాఠశాలలు మరియు కాలేజీలలో విద్యార్థుల రోజువారీ బయోమెట్రిక్ హాజరు సజావుగా నమోదు కావడానికి ఇది తోడ్పడుతుంది అన్నారు.విద్యార్థులు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి పరిధిలోని పాఠశాలలు మరియు జూనియర్ కాలేజీల ప్రాంగణాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి అని అధికారులతో అన్నారు. విద్యార్థులు తమ సమీపంలోని గ్రామ మరియు వార్డు సచివాలయాలలో కూడా ఈ సేవలను ఉచితంగా పొందేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.5 నుండి 7, 15నుండి 17 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులందరూ ఆధార్ నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి హెడ్‌మాస్టర్లు, ప్రిన్సిపాల్స్ ద్వారా ప్రతి విద్యార్థి బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖా అధికారినీ ఆదేశించారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసుగల పిల్లలను ఏ ఒక్కరిని వదలకుండా ప్రతి ఒక్కరికి కచ్చితంగా ఆధార్ నమోదు చేయించాలని స్త్రీ శిశు సంక్షేమ అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల జనన ధృవీకరణ పత్రాలతో సమీప పాఠశాల లేదా సచివాలయ క్యాంపులకు వెళ్లి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా లో నూరు శాతం ఆధార్ నమోదు అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ పి. గ్లోరియా, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి ఏ. వెంకటలక్ష్మి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి. శ్రీలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి ఓ వి ఎస్ అనిల్ కుమార్, డి పి ఓ వై. దోసిరెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ఏవో డా. బాల, ఆధార్ రీజినల్ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఏ సత్య కళ, జిల్లా ఆధార్ కోఆర్డినేటర్ సిహెచ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



## కడప క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్.. ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి.



కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్ప మాధవి రెడ్డి 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు.నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను విన్నవించుకోగా.. ఆమె స్వయంగా వారి వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ పరిష్కారం చూపాలంటూ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. క్యాంప్ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. అర్జీదారుల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షిస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి అర్ ఏ ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 నంది పత్రిక** గ్రామ రెవెన్యూ సహాయకుల డిమాండ్ల సాధనకు అలుపెరగని పోరాటం తప్పదని అందుకు నిరంతరం కృషి చేస్తామని మండల యూనియన్ నాయకులు పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు, నిరసనలు మరియు సమ్మెలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరాహార దీక్ష చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు మాట్లాడుతూ. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ల సాధన కోసం ఆందోళన నిర్వహించి నినాదాలు చేశారు. ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టిన కారణంగా ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల యూనియన్ నాయకులు దస్తగిరి ,షేక్షావలి చంద్రశేఖర్ ,మల్లికార్జున సి కాసిం, బి విజయకుమార్, తిరుపాల్, పుల్లమ్మ అంజనమ్మ, వెంకటేశ్వరమ్మ శాంతమ్మ, ఎలిశమ్మ, సత్యవతి ,మరియమ్మ, తదితర వీఆర్ఏ లతోపాటు సుమారు 30 మందికి పైగా నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## కడప క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన కడప ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి రెడ్డి..




**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 23 కడప జిల్లా.** కడప నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ వి కడప శాసనసభ్యులు రెడ్డప్ప ప్రజా దర్బార్ కార్యక్రమంలో నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలు వినతులను విన్నవించుకోగా. ఆమె స్వయంగా వారి వద్ద నుండి అర్జీలను స్వీకరించారు ప్రజల సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్లు ద్వారా మాట్లాడి తక్షణ పరిష్కారం చూపాలంటే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. క్యాంప్ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కార వేదిక ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అర్జీదారుల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా నిరంతర పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీసీ,బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన... ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా సెప్టెంబర్ 23 (నంది పత్రిక )** 80 బన్నూరు నుంచి చాబోలు వరకు రెండు కోట్ల 53 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రోడ్డు నిర్మాణములో నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యము, రోడ్డు నిర్మాణము పూర్తయితే గ్రామ ప్రజలకు రైతులకు, వాహనదారులకు ప్రయాణ సౌకర్యం మెరుగు పడుతుందని వారు తెలిపారు. పోతులపాడు గ్రామంలో పి ఎం జె వై పథకం కింద సిసి రోడ్లకు 20 లక్షల నిధులతో గురువారం ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, కేసి కెనాల్ చైర్మన్ కట్ట పరమేశ్వర్ రెడ్డి, నల్లబోతుల రాముడు, దొడ్డు సుధాకర్, మాజీ సర్పంచ్ మద్దూర్ సుధాకర్, కే రవికుమార్ యాదవ్, తర్తూరు రమణారెడ్డి, పి. లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, తర్తూరు దేవాదాయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, బాలరాజు, దూదేకుల శాల, శేఖర్ గౌడ్, మందడి దొరబాబు రెడ్డి, అధికారులు ఎంపీడీవో డి. గోపికృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ ఎన్. నాగన్న , పంచాయతీరాజ్ ఏఈ బషీర్, డబ్ల్యూ ఎస్ ఏ ఈ నాగేంద్రబాబు, డి ఈ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి అండగా కూటమి ప్రభుత్వం





**మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.27.20 కోట్ల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం. తాజాగా 227 మందికి రూ.1.08 కోట్ల సీఎంఆర్ఎఫ్ రీయింబర్స్‌మెంట్ చెక్కులు అందజేత. -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ జిల్లా, బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 23 నంది పత్రిక**అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల విషయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అండగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు మైలవరం నియోజకవర్గం వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి రీయింబర్స్‌మెంట్ చెక్కులు, ఎల్ఓసీల రూపంలో మొత్తం రూ. 27,20,36,573 ఆర్థిక సహాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గారు వెల్లడించారు. ఇందులో 2,184 మంది లబ్ధిదారులకు రూ. 12,79,26,980 విలువైన సీఎంఆర్ఎఫ్ రీయింబర్స్‌మెంట్ చెక్కులు మంజూరు కాగా, 795 మందికి రూ. 14,41,09,593 విలువైన ఎల్ఓసీలు మంజూరైనట్లు తెలిపారు.ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు వారి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తాజాగా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి రీయింబర్స్‌మెంట్ చెక్కులను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా 227 మంది లబ్ధిదారులకు రూ. 1,08,26,169 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి.రెడ్డిగూడెం మండలం: 46 మందికి రూ. 19,94,306 మైలవరం మండలం: 74 మందికి రూ. 30,99,458- జి.కొండూరు మండలం: 46 మందికి రూ. 20,65,448

ఇబ్రహీంపట్నం మండలం: 32 మందికి రూ. 20,73,32 విజయవాడ రూరల్ మండలం: 29 మందికి రూ. 15,93,630రాజకీయాలు, పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు వైద్య చికిత్స ఖర్చుల విషయంలో సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీల ద్వారా నిరంతరం సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను కూడా సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు లబ్ధిదారులకు అందజేశారు.ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించి కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) గారు, కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

### కడప జిల్లా మాల మహానాడు అధ్యక్షులు జేష్టాది భాస్కర్(మాల మహానాడు జి చెన్నయ్య వర్గం



**ప్రొద్దుటూరు: సెప్టెంబర్ 23 (నంది పత్రిక):**వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర్ డిమాండ్ చేశారు. వీఆర్ఏలు చేపట్టిన నిరాహార దీక్షలకు మద్దతుగా మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ర్యాలీ నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వేల మందికి పైగా వీఆర్ఏలు రెవెన్యూ వ్యవస్థలో సేవలందిస్తున్నారని, తమ ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం వారు ఆందోళన చేస్తున్నారని జేష్టాది భాస్కర్ తెలిపారు. వీఆర్ఏలకు ప్రస్తుతం ఉన్న జీతభత్యాలను పెంచాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని, తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని, పదోన్నతుల కోటాను 30 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి శివాలయం సర్కిల్ మీదుగా ర్యాలీగా వెళ్లి ప్రొద్దుటూరు తహసీల్దార్‌ను కలిసి వీఆర్ఏల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వీఆర్ఏల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మాల మహానాడు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా యువజన అధ్యక్షులు తిట్ల చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి కొత్త మాస్ రాబర్ట్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, ప్రొద్దుటూరు తాలూకా యూత్ అధ్యక్షులు మోపూరి పుష్పరాజ్, సురేష్, మధు, జయపాల్, వివిధ మండలాల వీఆర్ఏ సంఘాల అధ్యక్షులు, ప్రొద్దుటూరు వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు రాచకుంట చిన్న మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సమీపించగానే నిధుల విడుదల ఎందుకు?

### బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్



**కడప, సెప్టెంబర్ 23:**పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం నగరాలు, పురపాలక సంస్థలకు పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ప్రశ్నలు లేవనెత్తారు.బుధవారం కడప నగరంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..కడప జిల్లాకు సుమారు రూ. 266 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం, ఎన్నికల సమయంలో ప్రజలను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలుగా కనిపిస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలను ఎన్నికలతో సంబంధం లేకుండా నిరంతరం పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు వయస్సు ఆధారంగా ఇచ్చే అదనపు పెన్షన్‌ను పెంచడం కూడా ఎన్నికల సమయాన తీసుకున్న నిర్ణయంగా ప్రజల్లో చర్చ జరుగుతోందని బండి జకరయ్య పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులు ప్రజల సొమ్ము, అవి ఎన్నికల ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా అవసరాల కోసం వినియోగించాలి అని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపించినప్పుడే అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయడం కంటే, ఐదేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య విలువలు, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తుందని బండి జకరయ్య తెలిపారు. ఎన్నికల సమయంలో హామీలు, నిధుల ప్రకటనలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నాల కంటే, ప్రజల సమస్యలను వాస్తవంగా పరిష్కరించడమే ప్రభుత్వానికి ప్రధాన బాధ్యత అని అన్నారు.కడప పట్టణంతో పాటు జిల్లాలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు బండి జకరయ్య తెలిపారు. విలేకరుల సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, కిషోర్, కరీం, రత్నం, వన్నూరు, శ్రీను, సిద్దయ్య పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాలు జారీలో తాహసిల్దార్లు, వీ ఆర్ ఓ లు బాధ్యత వహించాలి

### ఈకేవైసీ చేయించడంలో ఏ టువంటి అలసత్వం వహించిన తగు చర్యలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక**పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయడంలో తాహసిల్దార్లు, వీ ఆర్ ఓ లు బాధ్యత వహించాలి అని ఈ కేవైసీ చేయించడంలో ఏటువంటి అలసత్వం వహించరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ అన్నారు. బుధవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డీవోలు, తాహసిల్దారు లు, సర్వే అధికారులతో ఆమె గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ ,మాట్లాడుతూ అర్హులైన రైతులకు నిర్ణీత సమయంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పక్రిలో భూ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా రీ సర్వే ను డిసెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ,దానికి అనుగుణంగా కార్యచరణ ఉండాలని రెవిన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి రీ సర్వే పనులు తనిఖీ చేయాలని సమస్యలు ఉంటే అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు . రైతులకు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడంలో ఎటువంటి అలసత్వం వహించరాదని అన్నారు. గ్రామాల వారీగా రైతులు ఈ కేవైసీ పురోగతిని పర్యవేక్షించి ఇంకా పూర్తి కానీ రైతులను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె .జాషువా, తాహసిల్దార్ సుందర్ సింగ్, డీటీలు శేఖర్, జీవన రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర తీరానికి చేరువైన తీవ్ర వాయుగుండం.. అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తర కోస్తాంధ్ర తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. ఇది రానున్న కొద్ది గంటల్లోనే తీరాన్ని దాటనుండటంతో ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాతావరణ శాఖ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 7 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. బుధవారం సాయంత్రం 5:30 గంటల సమయానికి ఇది ఉత్తరాంధ్ర తీరానికి అత్యంత సమీపంలో, కళింగపట్నానికి నైరుతి దిశగా 30 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి ఈశాన్యంగా 90 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఈ వాయుగుండం రానున్న 3 నుంచి 4 గంటల్లో విశాఖపట్నం, ఒడిశాలోని గోపాల్‌పూర్ మధ్య, కళింగపట్నానికి సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

వాయుగుండం ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర, యానాంలోని చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. ముఖ్యంగా, ఉత్తర కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ సమయంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, కొన్నిసార్లు గాలి వేగం గంటకు 70 కిలోమీటర్లకు చేరుకోవచ్చని తెలిపారు.

రాయలసీమలోనూ అనేక చోట్ల తేలికపాటి జల్లులు, అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. వాయుగుండం తీరం దాటిన తర్వాత క్రమంగా బలహీనపడుతుంది. సెప్టెంబర్ 24 తర్వాత వర్షాల తీవ్రత తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, మరో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, బలమైన గాలులు కొనసాగవచ్చని అధికారులు సూచించారు. తీరప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## దేవరాయపురం అంగనవాడి కేంద్రంలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం




**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 నంది పత్రిక** 9 జాతీయ పోషణ మాసంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని దేవరాయపురం 2 అంగనవాడి కేంద్రంలో బుధవారం నాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో తల్లుల సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ భాగస్వామ్యం మరియు జవాబు దారితనముపై తల్లులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా దస్తగిరమ్మ మాట్లాడుతూ పోషణ అంటే మన శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు ప్రోటీన్లు పిండి పదార్థాలు విటమిన్లు మినరల్స్ అన్ని కూడా సమపాలలో అందినప్పుడే పోషక ఆహారం మన శరీరానికి అందుతుంది లేకపోతే లోప పోషణ ఏర్పడి తద్వారా బలహీనమై వ్యాధులను ఎదుర్కొనే శక్తి తగ్గిపోతుంది తొందరగా రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా ప్రతిరోజు ఏదో ఆకలి తీరాలి అని కడుపు నిండాలని ఆహారం తినకుండా ప్రతిరోజు ఎన్ని రకాల పోషకాలు మన శరీరానికి అందుతున్నాయా అని ఆలోచనతో మన ప్రతిరోజు తినే ఆహారం అలవాట్లలో మార్పులు చేసుకోవాలి అన్ని రకాల ఆకుకూరలు తినడం ద్వారా మంచి పోషకాలు శరీరానికి అందుతాయి గర్భవతిగా ఉన్నప్పటి నుంచే అన్ని రకాల ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు తినడం ద్వారా మంచి పోషణ లభించి తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు పుట్టబోయే బిడ్డ కూడా పోషణ లోపం లేకుండా జన్మిస్తారని వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎల్ వెంకట సుబ్బమ్మ శివమ్మ తల్లులు పాల్గొన్నారు

## పారిశ్రామిక భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత అత్యవసర సమయాల్లో శాఖల సమన్వయం తప్పనిసరి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ ఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.జిల్లా విపత్తు నిర్వహణ బృందం(జిల్లా క్రైసిస్ గ్రూప్) సమావేశం బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఫైర్, విద్యుత్, వైద్య, రవాణా, కాలుష్య నియంత్రణ, పరిశ్రమలు, ప్రజారోగ్యం తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రమాదక పరిశ్రమల్లో వినియోగిస్తున్న వివిధ రకాల రసాయనాలు, వాటి భద్రతా ప్రమాణాల అమలు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం, సహాయక చర్యల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదకర రసాయనాలను వినియోగించే కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, లోపాలను గుర్తించిన వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో కర్మాగార యాజమాన్యం, ఫ్యాక్టరీస్ శాఖ, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, వైద్య, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ తదితర సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రమాదం సంభవించిన వెంటనే సమాచారం చేరవేయడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అగ్నిమాపక చర్యలు చేపట్టడం, వైద్య సహాయం అందించడం, పరిస్థితిని నియంత్రించడం వంటి అంశాల్లో ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని తెలిపారు.ప్రమాదకర కర్మాగారాల్లో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పరిశ్రమల ప్రాంగణ అత్యవసర ప్రణాళిక, ప్రాంగణ వెలుపలి అత్యవసర ప్రణాళిక, అత్యవసర రక్షణ సాధనలు, నమూనా కవాతులు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ, వ్యక్తిగత రక్షణ పరికరాలు, అగ్నిమాపక ఏర్పాటు విధానాలు, అగ్ని నిరోధక ఏర్పాట్లు, ప్రథమ చికిత్స, వైద్య అవసరాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. కర్మాగారాల్లో పనిచేసే సిబ్బందికి రసాయనాల వల్ల కలిగే ప్రమాదాలు, భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానం, రక్షణ పరికరాల వినియోగంపై నిరంతరం శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరికరాలు, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స సామగ్రి, వ్యక్తిగత రక్షణ పరికరాలు అందుబాటులో ఉండటంతో పాటు అవి పనిచేసే స్థితిలో ఉన్నాయో లేదో క్రమం తప్పకుండా అధికారులు తనిఖీ చేయాలని తెలిపారు.పరిశ్రమల యాజమాన్యాలు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకునేందుకు క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అన్నారు. దీనివలన గుర్తించిన లోపాలను విశ్లేషించి, భవిష్యత్తులో ప్రమాదాలను ఎదుర్కొనేందుకు దోహదపడుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రమాదకర కర్మాగారాల యాజమాన్య ప్రతినిధులు తమ కర్మాగారాల్లో వినియోగిస్తున్న రసాయనాలు, వాటి నిల్వ విధానం, భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర స్పందన వ్యవస్థలు, సిబ్బందికి అందిస్తున్న శిక్షణ, అత్యవసర పరిస్థితుల్లో చేపడుతున్న చర్యలు, విపత్తు నిర్వహణకు సంబంధించిన అంశాలను సమావేశంలో వివరించారు. ప్రమాదకర రసాయనాలను వినియోగించే పరిశ్రమల్లో ముందస్తు భద్రతా చర్యలు, సిబ్బందికి నిరంతర భద్రతా శిక్షణ, అత్యవసర పరికరాల అందుబాటు, క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహణ, అత్యవసర సమాచార వ్యవస్థను పటిష్టం చేయడం వంటి చర్యలను నిరంతరం కొనసాగించాలని సమావేశంలో సూచించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాల అమలును పర్యవేక్షించడం, లోపాలను సకాలంలో సరిదిద్దడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కృష్ణా రీజియన్ కె. శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి యు. మంగపతి రావు, జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, భీమవరం జి. స్వాతి, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రమాదకర కర్మాగారాల యాజమాన్య ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఈ నెల 30న పేదలకు పట్టాభిషేకం..






**- సీఎం చేతుల మీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ**
**- తొలిదశలో 24,042 మంది లబ్ధిదారులకు పట్టాలు**
**- క్రమబద్ధీకరణతో పేదల చేతుల్లో రూ. 23,213 కోట్ల విలువైన ఆస్తి**
**- అన్ని హక్కులతో ప్రజల దశాబ్దాల కల నెరవేరుతున్న శుభవేళ**
**- ఇంకా ఎవరైనా మిగిలితే రెండో దశలో వారి సమస్యలనూ పరిష్కరిస్తాం**
**- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటం, ప్రతి పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, పూర్తి హక్కులతో కూడిన ఆస్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 30న విజయవాడలో గౌరవ ముఖ్యమంత్రి చేతులమీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ జరగనుందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తొలిదశలో జిల్లా వ్యాప్తంగా 24,042 మంది లబ్ధిదారులకు రూ. 23,213 కోట్ల మార్కెట్ విలువ కలిగిన ఆస్తి క్రమబద్ధీకరణ ద్వారా పేదల చేతికి అందుతుందని పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్.. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరిగే కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వమని.. పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. 1970, 1980ల్లో, తదుపరి సంవత్సరాలలో జారీచేసిన ఎన్‌టీఆర్ పట్టాలు, ఇతర పట్టాలకు సంబంధించి 12,710 మంది లబ్ధిదారులకు జీవోఎంఎస్ నెం.306 ద్వారా మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లో ఉంటున్న 2,586 మంది లబ్ధిదారుల కేసులను జీవోఎంఎస్ నెం.30 ద్వారా పరిష్కరించి, క్రమబద్ధీకరించడం జరిగిందన్నారు. 8,746 మంది ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ (పీవోటీ) ఉల్లంఘనదారుల సమస్య కూడా పరిష్కారమైందన్నారు. ఇలా ఎన్.టి.ఆర్. జిల్లా పరిధిలోని విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు, విజయవాడ మధ్య, గన్నవరం, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు నియోజకవర్గాల పరిధిలో 24,042 మంది లబ్ధిదారులకు చెందిన 616.56 ఎకరాల (దాదాపు 29,84,145 చదరపు గజాలు) భూమికి సంబంధించి ప్రైవేటు ఆస్తికి సమానంగా అన్ని హక్కులతో పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ ప్రజల దశాబ్దాల కల నెరవేరుతోందని.. రెండో దశలోనూ మిగిలిన వారి సమస్యలు పరిష్కారమవుతాయని, అందరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. సమష్టి కృషి, పటిష్ట సమన్వయం కారణంగా ఇది సాధ్యమైందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. వివిధ సమావేశాల్లో చర్చించి, సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరిగిందని, దశాబ్దాలుగా జటిలంగా ఉన్న సమస్యను పరిష్కరించి, పేదలకు భరోసా కల్పించినందుకు గౌరవ సీఎం, గౌరవ డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏవైనా ఉంటే వాటిని కూడా పరిశీలించి క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు సమష్టిగా కృషిచేసి పట్టాల పంపిణీకి సన్నద్ధమైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు, నియమనిబంధనలను అనుసరించి పట్టాలు అందించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యయుతమైన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

**ఇప్పటికైనా వైసీపీ విధానాలు మార్చుకోకపోతే మనుగడ కష్టం**
**గురువులను గౌరవిస్తేనే చక్కటి సమాజాన్ని నిర్మించగలం**
**విలేఖరుల సమావేశంలో గద్దె అనురాధ**




**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు నిరసన వ్యక్తం చేయడానికి అవకాశం లేకుండా టీడీపీ నాయకులను హౌస్ అరెస్ట్‌లు చేయించారని, కాని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అలా చేయకుండా ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు నిరసన వ్యక్తం చేసుకునే అవకాశాన్ని ప్రజాస్వామ్యయుతంగా కల్పిస్తుంటే, వారు దుర్వినియోగం చేస్తున్నారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం జరిగింది. టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపై చేసి సుమారు 16 వేల మందికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. మెగా డీఎస్సీలో ఎటువంటి లోపాలు లేకుండా చేయడమే కాకుండా, ఉపాధ్యాయుల బదిలీల విషయంలో కూడా కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించారని చెప్పారు. గత ప్రభుత్వంలో పాఠశాలలో టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారని, ఇప్పుడు ఉపాధ్యాయులతో అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ మరో డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధం అవుతోందని వెల్లడించారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారు శాప్ కార్యాలయానికి వచ్చి వారి సర్టిఫికెట్లను చూపిస్తుంటే వాటిని చూసే ప్రయత్నం కూడా వైసీపీ నాయకులు చేయడంలేదని తెలిపారు. గురువులను దుర్భాషలాడుతూ రాళ్లు, కోడిగుడ్లు విసరడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అమానుష క్రీడలను ఆడుతున్నారని, ప్రజలు వీటిని సహించరని అన్నారు. శాంతియుతంగా చేయాల్సిన నిరసనను వైఎస్సార్‌సీపీ నాయకులు హింసా కాండగా మార్చారని చెప్పారు. దౌర్జన్యం చేయడం ద్వారానే అధికారంలోకి వస్తామనే భ్రమల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారని, దౌర్జన్యాలు చేస్తేనే జగన్ దృష్టిలో పడతామనే ఆలోచనల్లో ఆ పార్టీ నాయకులు ఉన్నారని ఆమె చెప్పారు. గురువులను సదా గౌరవించుకుని మంచి సమాజాన్ని నిర్మించుకుందామని గద్దె అనురాధ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్, చలసాని రమణ, గద్దె ప్రసాద్, దయాల శీరీషా, సుగసాని రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలి

**1లి1వ డివిజన్‌లో రూ.2 కోట్ల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**
**సొంత నిధులను ప్రజలకు అందచేస్తున్న మనసున్న మారాజు ఎమ్మెల్యే గద్దె రామమోహన్**
**జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు**



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జనసేన నాయకుడు అమ్మిశెట్టి వాసు చెప్పారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ రైతు బజార్‌రోడ్డు హై స్కూల్ రోడ్డు చివర ఉన్న రవీంద్ర ఫంక్షన్ హాలులో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై నియోజకవర్గంలోని పేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2 కోట్ల విలువైన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముమ్మనేని ప్రసాద్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఈ సీఎంఆర్‌ఎఫ్‌ను నిర్వహిస్తున్నారన్నారు. గత ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కేవలం ఐదుగురికి కూడా సీఎంఆర్‌ఎఫ్ కింద చెక్కులను అందచేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కష్టాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సీఎంఆర్‌ఎఫ్‌ను నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం ఉంటే సీఎంఆర్‌ఎఫ్ ద్వారా నూటికి నూరు శాతం అయిన ఖర్చులను లబ్ధిదారులకు అందచేసేవారని, రాష్ట్ర ఆదాయం తక్కువగా ఉన్నా పేదలు అత్యవసరం సమయంలో చేసిన వైద్య ఖర్చుల్లో అధిక శాతం నిధులను ప్రభుత్వం ఈ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా వారికి అందచేస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ అమలుకు ఒక్క రూపాయి కూడా తగ్గించకుండా ఇటు సీఎంఆర్‌ఎఫ్‌ను సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు మరింతగా మద్దతు తెలపాలని కోరారు. అంతేకాకుండా ప్రజలకు మరింత ఎక్కువ మందికి ఈ సీఎంఆర్‌ఎఫ్ గురించి తెలుసుకొని దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు.

జనసేన పార్టీ నాయకుడు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చే ఏకైక నాయకుడు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అని అన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా అన్ని సమయాల్లో ప్రజలకు అండగా ఉండే మనసున్న నాయకుడు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అని చెప్పారు. వైద్య సహాయం కోసం వెళ్ళిన వారికి తన సొంత నిధుల నుంచి వారికి ఆర్థిక సహాయం చేసే మారాజు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అని అన్నారు. ఈ విషయాలను రాష్ట్రంలోని ఏ ఏమ్మెల్యే లేదా సీనియర్ నాయకుడిని అడిగినా చెబుతారని అన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాదెండ్ల రాజేష్, దేవినేని అపర్ణ, పేరేపి ఈశ్వర్, భాగం సాయి ప్రసాద్, సుగసాని రత్నశ్రీ, దయాల శిరీషా గాంధి, జాస్తి సురేష్, చలసాని రమణ, దేవరపల్లి ఆంజనేయులు, గద్దె రమేష్, పడాల గంగాధర్, హరి ప్రసాద్, బంగారు మురళీ, అబ్దుల్ కరీమ్, సింగంశెట్టి రమేష్, గల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవ, మార్గదర్శకత్వంతో ఉల్లాస్ అక్షరాంధ్రలో పశ్చిమగోదావరికి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం.....

**99.99 శాతం ఉత్తీర్ణతతో జిల్లాకు ఘనత**
**జిల్లా నోడల్ అధికారి కేవీవీ సత్యనారాయణ...**



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం అమలు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందించిన ప్రోత్సాహం, నిరంతర మార్గదర్శకత్వం, ప్రత్యేక చొరవ ఎంతో కీలకమని జిల్లా వయోజన విద్యాశాఖ నోడల్ అధికారి కె.వి.వి. సత్యనారాయణ తెలిపారు.జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు సూచనలు, మార్గదర్శకాలు అందించారని తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ అందించిన మార్గదర్శకత్వం ఫలితంగానే జిల్లాకు ఈ ఘనత దక్కిందని పేర్కొన్నారు.గత సంవత్సరం పశ్చిమగోదావరి జిల్లాలో 68,865 మంది ఉల్లాస్ అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేసుకోగా, వారిలో 67,965 మంది ప్లాంట్ పరీక్షకు హాజరయ్యారు. 900 మంది గైర్హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 67,958 మంది ఉత్తీర్ణత సాధించి 99.99 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. దీంతో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందించిన ప్రోత్సాహం, సమన్వయం, మార్గదర్శకత్వంతో భవిష్యత్‌లో కూడా వయోజన విద్యా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విజయానికి సహకరించిన జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ సిబ్బంది, పీడీ డీఆర్డీఏ, పీడీ డ్వామా, పీడీ మెప్మా, జిల్లా జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి, పీజీఆర్‌ఎస్ ప్రత్యేక అధికారి, ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఎం, ఏపీవో, సీఎంఎం తదితర అధికారులు, సిబ్బందికి జిల్లా వయోజన విద్యాశాఖ తరఫున జిల్లా నోడల్ అధికారి కె.వి.వి. సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.


# కూటమి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు చెప్పండి

**కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించాలి**
**టీడీపీ క్యాడర్ కు గద్దె దిశానిర్దేశం**




**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక** కార్పొరేషన్ ఎన్నికలలో కూటమి నాయకులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు విడమరచి చెప్పాలని తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ టిడిపి క్యాడర్ కు పిలుపునిచ్చారు. బుధవారంనాడు తూర్పు శాసనసభ్యుని కార్యాలయంలో ప్రతి నెలలో నిర్వహించే టిడిపి నియోజకవర్గ సమావేశం జరిగింది. తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని చిన్న, పెద్ద నాయకులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్లో కూటమి అత్యధిక సీట్లు సాధించి విజయం పొందాలని ఆకాంక్షించారు. కార్పొరేష్ వార్డుల సంఖ్య 86కు పెరిగిందని, ఓటర్ల జాబితాలు కూడ వెలువడ్డాయని తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో గతంలొ 21 వార్డులుండగా ప్రస్తుతం వాటి సంఖ్య 29 అయిందని చెప్పారు. మారిన వార్డుల సరిహద్దులను సరి చూసుకొని ప్రజల వద్దకు వెళ్లి, పరిచయం చేసుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్నఅభివృద్ధి, సంక్షేమం గురించి వివరించి చెప్పాలని ఆయన క్యాడర్ కు సూచించారు. గత రెండేళ్లలో కార్పొరేషన్ క్రింద కోట్లాది రూపాయలను ఖర్చు చేసి రోడ్లు, కల్వర్టులు, తాగు నీటి పనులు, కరెంటు పనులు అనేకం చేయించామని గుర్తుచేశారు. స్వయం ఉపాధి కొరకు అనేక మందికి పార్టీ తరఫునుంచి సహకారం అందించామని చెప్పారు. అన్నింటినీ ప్రజలకు వివరించి మంచి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, గాబ్రియెల్, రత్నశ్రీ, దయాల శిరీష గాంధీ, గద్దె రమేష్, తాడి బాబూరావు, గల్లా రవి, అజయకుమార్, పడాల గంగాధర్, సతీష్ చంద్ర, కొత్తపల్లి రమేష్, కర్ణా రమేష్, శింగంసెట్టి రమేష్, రాయి రంగమ్మ, బాగం సాయి, పులమోలు లక్ష్మీ, కొర్రా అప్పన్న, గొరిపర్తి నామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులపై దాడి గర్హనీయం: విలేఖరుల సమావేశంలో గద్దె రామమోహన్ ఉపాధ్యాయులపై వైసీపీ దాడి గర్హనీయమని తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. పార్టీ క్యాడర్ సమావేశం అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డీఎస్సీలో ఎటువంటి లోపాలు లేకుండా టీచర్లను రిక్రూట్ చేసుకుందని తెలిపారు. ఏ ఒక్క టీచర్ ను అడిగినా ప్రభుత్వం డీఎస్సీని ఎంత పారదర్శకంగా నిర్వహించిందో చెబుతారన్నారు. వాస్తవానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అత్యధికమంది టీచర్లను డీఎస్సీల ద్వారా ప్రభుత్వంలోకి తీసుకున్నారని, వారి బదిలీల కొరకు పారదర్శకంగా ఉండే కౌన్సెలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. పిల్లలకు బోధన చేసే టీచర్లపై దౌర్జన్యం చేయడం సరికాదని, గర్హనీయమని, వైసీపీ వారి చర్యలను తాను ఖండిస్తున్నానని గద్దె రామమోహన్ చెప్పారు.

## భక్తి శ్రద్ధలతో గణనాథుడిని దర్శించుకున్న ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23 నంది పత్రిక:** నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక పందిరిలో కొలువై ఉన్న గణనాథుడిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భక్తులు, మహిళలు, కూటమి నేతలతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నందిగామ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నందిగామలో ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందించేలా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు.



# రాహులే మోదీ విజయ రహస్యం!

పావు శతాబ్ది క్రితం నాటి మాట. 2001 అక్టోబర్ 1న న్యూఢిల్లీలో ఉన్న నరేంద్రమోదీ ఫోన్ మోగింది. 'ఎక్కడున్నారు?' అని అడిగిన ప్రశ్న విని మోదీ చకితులయ్యారు. ఎందుకంటే ఆ స్వరం ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయిది. 'శ్మశానంలో ఉన్నాను' అని మోదీ జవాబిచ్చారు. వాజపేయి దిగ్భ్రాంతి చెందారు. 'అక్కడేం చేస్తున్నారు?' అని అడిగారు. 'నిన్న విమాన ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ నేత మాధవరావు సింధియాతో పాటు నా మిత్రుడు, ఫోటో జర్నలిస్టు గోపాల్ భిస్త్ కూడా మరణించాడు. అతడి అంత్యక్రియలకు వచ్చాను' అని మోదీ చెప్పారు. 'సరే, సాయంత్రం రండి..' అని వాజపేయి ఫోన్ పెట్టేశారు. సాయంత్రం తనను కలిసిన మోదీని చూడగానే వాజపేయి నవ్వుతూ 'ఢిల్లీలో పంజాబీ తిండి బాగా ఒంటబట్టినట్లుంది. మీకిక్కడ ఏమీ పనిలేదు. గుజరాత్‌కు వెళ్లి అక్కడ పనిచేసుకోండి' అని చెప్పారు. వాజపేయి ఏమంటున్నారో మోదీకి మొదట అర్థం కాలేదు. అప్పటికే ఆయన ఆరేళ్లుగా ఢిల్లీలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వివిధ రాష్ట్రాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 'గుజరాత్‌లో ఏమి చేయాల్సి ఉంటుంది సార్' అని వాజపేయిని మోదీ అడిగారు. 'ఏం చేస్తారు? ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాలి' అని అటల్జీ అన్నారు. మోదీ ఉబ్బితబ్బిబ్బయ్యారు. తనకు అంత పెద్ద బాధ్యత అప్పగిస్తారని ఆయన ఊహించలేదు. 'నేను ఇంతవరకూ అసెంబ్లీ ముఖమే చూడలేదు. ముఖ్యమంత్రి కార్యాలయంలోకి అడుగు పెట్టలేదు. ఆరేళ్లుగా అక్కడేం జరుగుతున్నదో నాకు తెలియదు' అని మోదీ అన్నారు. 'నేను కూడా మొదటిసారి ఢిల్లీ వచ్చినప్పుడు నాకిక్కడ ఎవరూ తెలియదు' అని వాజపేయి చమత్కరించారు. మోదీ వెన్వెంటనే తనకు మార్గదర్శకుడైన లాల్‌కృష్ణ ఆడ్వాణీ ఇంటికి వెళ్లారు. 'అటల్జీ అంతా చెప్పారు కదా?' అని ఆయన అనేసరికి మోదీ ఆశ్చర్యపోయారు. తనను గుజరాత్ పంపాలన్న ఆలోచన వాజపేయి ఒక్కరిదే కాదని ఆయనకు అర్థమైంది. అప్పటి ఆరెస్సెస్, సర్ సంఘ్ చాలక్ సుదర్శన్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి మదన్‌దాస్ దేవి, సీనియర్ నేత దత్తోపంత్ థేంగ్డీలతో చర్చించిన తర్వాతే తాను, వాజపేయి కలిసి నిర్ణయం తీసుకున్నామని మోదీకి ఆడ్వాణీ చెప్పారు. ఆ తరువాత అశోకా రోడ్‌లోని బీజేపీ కార్యాలయానికి మోదీ వెళ్లారు. అక్కడ విలేఖర్లతో మాట్లాడుతూ 'నేను మళ్లీ గుజరాత్‌లో అడుగుపెడుతున్నాను' అని మందహాసంతో చెప్పారు. పత్రికా గోష్ఠిని ముగిస్తూ ప్రతి ఒక్కరితో కరచాలనం చేశారు. అప్పట్లో ఆయనకు విలేఖర్లతో మంచి సంబంధాలు ఉండేవి. విలేఖర్ల సమావేశంలో మాట్లాడేందుకు ఇతర నేతలతో పోటీపడేవారు. ఆ తర్వాత అంత హాయిగా ఆయన మాట్లాడడాన్ని నేనెప్పుడూ చూడలేదు. మోదీని ముఖ్యమంత్రిగా గుజరాత్ పంపాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయం తీసుకోవడానికి ముఖ్య కారణాలున్నాయి. గుజరాత్‌లో పార్టీ అగ్రనేతలు కేశుభాయి పటేల్, శంకర్‌సింగ్ వాఘేలాల మధ్య అంతర్గత చిచ్చు నేపథ్యంలో మోదీ 1995లో ఢిల్లీ రావాల్సి వచ్చింది. 1998 ఫిబ్రవరిలో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లో పార్టీని గెలిపించేందుకు ఆయన విశేష కృషి చేశారు. మోదీ ప్రాధాన్యాన్ని గుర్తించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు కుశాభావు ఠాక్రే ఆయనను గోవిందాచార్య, వెంకయ్యనాయుడు, సుమిత్రా మహాజన్‌లతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. 2000లో బంగారు లక్ష్మణ్ అధ్యక్షుడైన తర్వాత కూడా మోదీని తన టీమ్‌లో కొనసాగించారు. ఈ మధ్య కాలంలో గుజరాత్‌లో పార్టీ పరిస్థితి బాగా బలహీనపడింది. పటిష్ఠ పాలననందించడంలో కేశుభాయి పటేల్ వైఫల్యం, తీవ్ర కరువు తాండవించడం, భుజ్‌లో భయానక భూకంపం సంభవించినప్పుడు ప్రభుత్వం సరైన సహాయక చర్యలు చేపట్టలేకపోవడంతో బీజేపీ ప్రతిష్ఠ తీవ్రంగా దిగజారింది. స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘోరంగా దెబ్బతింది. మొత్తం 25 జిల్లా పంచాయతీల్లో 23 పంచాయతీలను బీజేపీ కోల్పోయింది. పట్టణ ప్రాంతాల్లో కూడా బీజేపీ పట్టు కోల్పోసాగింది. 2001 సెప్టెంబర్‌లో ఆడ్వాణీ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని సబర్మతితో సహా రెండు స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓడిపోయింది. గుజరాత్‌లో నాయకత్వ మార్పు జరగాల్సిందేనని పార్టీ పరిశీలకులు మదన్ లాల్ ఖురానా, కుశాభావు ఠాక్రే నివేదిక సమర్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే వాజపేయి, ఆడ్వాణీల నిర్ణయం మేరకు 2001 అక్టోబర్ 7న మోదీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నరేంద్రమోదీ సుదీర్ఘకాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడమే కాకుండా ప్రధానమంత్రి అవుతారని, అధికారంలో పాతికేళ్ల ప్రస్థానం పూర్తి చేస్తారని వాజపేయి, ఆడ్వాణీలు ఆ రోజు బహుశా ఊహించి ఉండకపోవచ్చు. ఒక పదవిని సాధించడమే కాక, ఆ పదవిలో స్థిరపడి తిరుగులేని నాయకుడుగా ఎదగగలగడం వెనుక మోదీ విజయ రహస్యం ఏమిటి?

మోదీ ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలుత చేసిన పని పార్టీలో అంతర్గత కుమ్ములాటలను ఉక్కుపిడికిలితో అణచివేయడం తనకు వ్యతిరేకంగా ఉన్న సంజయ్ జోషిని గుజరాత్ నుంచే కాక పార్టీ నుంచి కూడా బయటకు పంపించడంలో మోదీ కృతకృత్యులు కాగలిగారు. సామ, దాన, భేద దండోపాయాలతో తనకు ఎదురు లేకుండా చేసుకుంటేనే మనుగడ సాధించగలమని ఆయన గ్రహించడమే అందుకు కారణం. చిన్నప్పుడు శాఖలో ఒక వ్యక్తి ఆదేశాలివ్వడం, అందరూ వాటిని క్రమశిక్షణతో పాటించడం మోదీ మనసుపై ప్రగాఢ ప్రభావం చూపింది. సంఘ్ పరివార్ వ్యవహారశైలే ఆయన డీఎన్ఏగా మారింది. నాయకుడన్న వ్యక్తి ఏది చెబితే అదే జరగాలని, రెండో అభిప్రాయానికి ఆస్కారం లేదని ఆయన పూర్తిగా విశ్వసించారు. తన చుట్టూ ఉన్నవారు తననే గమనించేలా, తన మాటే వినేలా చేయడం ఆయన తత్వంలో జీర్ణించుకుపోయిందని ఆయనపై రచనలు చేసిన అనేకమంది రచయితలు అభిప్రాయపడ్డారు. నరేంద్రమోదీ తన ప్రత్యర్థులను ఎప్పుడూ సహించరని, గుజరాత్‌లో ఆయన మంత్రివర్గంలో హోంశాఖ సహాయమంత్రిగా ఉన్న గోవర్ధన్ జడాఫియా వ్యాఖ్యానించారు. జడాఫియా మాత్రమే కాదు, మోదీకి గురువుగా ప్రసిద్ధుడైన కేశుభాయి పటేల్ కూడా తన శిష్యునికి వ్యతిరేకంగా వేర్వేరు పార్టీలు స్థాపించి తెరమరుగయ్యారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తాను అనుసరించిన వైఖరినే ప్రధానమంత్రి అయ్యాక కూడా మోదీ అనుసరించారు. గుజరాత్ అల్లర్ల సమయంలో తనకు అండగా నిలిచి తన పదవి పోకుండా కాపాడి, మొత్తం పార్టీ మద్దతునిచ్చేలా చేసిన లాల్‌కృష్ణ ఆడ్వాణీ, తనను ఏకతా యాత్రలో వెంట తీసుకువెళ్లిన మురళీ మనోహర్ జోషిని ఆయన మార్గదర్శక మండలికి పంపించారు. అయితేనేం, మోదీ ప్రధాని అయినప్పటి నుంచీ గత పన్నెండు సంవత్సరాలుగా బీజేపీలో ఎలాంటి లుకలుకలు లేవు. మంత్రులు గానీ, పార్టీ సభ్యులు గానీ నాయకత్వానికి వ్యతిరేకంగా కిక్కురుమన్న సందర్భాలు లేవు. ఎవరిని కేంద్రమంత్రిగా నియమించినా ముఖ్యమంత్రిగా నియమించినా, చివరకు పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎవరిని నియమించినా అడిగేవారు లేరు. ఒక పరిపాలకుడిగా బ్యూరోక్రాట్లతో చర్చించినట్లు మోదీ కనపడినా రాజకీయ కీకారణ్యంలో ఆయనే రారాజు. మోదీ చెప్పిందే వేదం. పార్టీ నేతలే కాదు, ఎన్డీఏలో ఒకప్పుడు మోదీని వ్యతిరేకించిన నేతలందరూ ఇవాళ ఆయన పుట్టిన రోజు వేడుకలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా పోటీపడి మోదీని పొగడడం, దీపాలు వెలిగించడం చేస్తున్నారంటే రాజకీయాలపై ఆయన పట్టు బిగించిన తీరును అభినందించాల్సిందే. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సైతం ఉపేక్షించిన నేతలు మోదీ జన్మదినాన్ని జరుపుకుంటున్నారంటే అది ఆయన నాయకత్వ విశిష్టత అని చెప్పక తప్పదు. ఇదివరకు నియంతృత్వ పాలకుల ఆధిపత్యానికి, నిఘాకు సంకేతంగా 'బిగ్ బ్రదర్ ఈజ్ వాచింగ్' అని హెచ్చరించేవారు. ఇప్పుడదే వ్యాఖ్య మోదీ విషయంలో వర్తిస్తుందని బీజేపీ, ఎన్డీఏ నాయకులందరికీ తెలుసు. ఎవరు దీపాలు వెలిగిస్తున్నారో, ఎవరు చప్పట్లు కొడుతున్నారో, ఎవరు తనను ఆకాశానికెత్తుతున్నారో మోదీకి తెలియకుండా ఉంటుందా? ఏమైతేనేం అధికారంలో పాతికేళ్లు పూర్తిచేసుకున్న పలువురు ప్రపంచ నేతల సరసన మోదీ కూడా చేరారు. తననే అందరూ గమనించేలా, తన గురించే అందరూ మాట్లాడేలా చేసుకోవడం. తనను విమర్శించినా, దూషించినా, తనను అవహేళన చేసినా తానే చర్చలో ప్రధాన కేంద్రం అయ్యేలా చూసుకోవడం మోదీ స్వభావం. ఇది ఆయన విజయ రహస్యంలో మరో కీలకాంశం. గుజరాత్ రోజుల నుంచీ ఆయన ఇదే శైలిని అవలంబిస్తున్నారు. వేషాలు మార్చినా, నాటకీయంగా వ్యవహరించినా, నవ్వినా, విదేశీ నేతలను హత్తుకున్నా అందరి దృష్టి తనపై పడేలా ఉద్దేశపూర్వకంగా చేయడమే మోదీ లక్ష్యం. దానివల్ల తన అభిమానులు, భక్తుల సంఖ్య ఏ మాత్రం తగ్గదని, పైగా తననెవరైనా విమర్శిస్తే వారు రెట్టింపు ఆగ్రహంతో దాడి చేస్తారని మోదీకి తెలుసు. తాను ఏమి చేసినా మైమరిచిపోయే, అంకితభావం గల భక్తులను పెద్ద సంఖ్యలో తయారు చేసుకోగలగడం మోదీ విజయానికి మరోకారణం. నెహ్రూ నుంచి వాజపేయి వరకూ ఏ నాయకుడికీ ఇలాంటి భక్తగణం లేనేలేదు. తన ఓటు బ్యాంకులో ప్రధానమైన హిందూత్వ వర్గాలను కోల్పోకుండా చూసుకున్నంతవరకూ తనకు నష్టం జరగదని మోదీ భావిస్తుండవచ్చు. జనసంఘ్, బీజేపీలో చిరకాలం పనిచేసిన ఒక పెద్దాయన ఇటీవల మోదీని కలిసి 'మీ విజయ రహస్యం ఏమిటో నాకు తెలుసు' అన్నారట. 'చెప్పుకోండి చూద్దాం' అని మోదీ అన్నారట. 'రాహుల్‌గాంధీ.!' అని ఆ పెద్దాయన ఇచ్చిన జవాబుకు మోదీ విరగబడి నవ్వారట! ఇటీవలి కాలంలో విద్యార్థుల మధ్య పెద్ద ఎత్తున తిరుగుతూ మోదీని అవహేళన చేస్తూ సంచలనం సృష్టిస్తున్న రాహుల్‌గాంధీ తనపై ఉన్న జనాభిప్రాయాన్ని మార్చివేయాలి. ఇది జరగాలంటే మోదీపై కనీసం ఒక బలమైన ఎన్నికల విజయాన్ని అయినా ఆయన సాధించాల్సిందే.

# వ్యక్తి పూజతో పాతాళంలోకే..!

ప్రజలు తజుకు ెచ్చిూ హీరో, హీరోయిూల్లు చీబీజూనించడం,్ుదట్ప ఆట ఉినిజూ కోణం వీగబడి ప్రదీణాలు కూడా క్డోప్జుడం వివిదీ ఉందర్భాల్లో చూశ్ఠం. చీది'క శోక్ష్పూ జ్యుక్చఖి పూజ. రాజకీజీూల్డో కూడా నాజీకులాు ధజుల్లుగా చూడడం, ఇంకా పిచ్చి జుుదిరి గుడులు కట్టించిూ్ూఖిలు కూడా జుచ్చాూు. ఈ ెటులాు పూజిణేఖి చీదీ్ంరి జ్యుక్చఖిగతం. క్రా, రాజకీజీ నాజీకుల విఔజీం్ూ. మీరు చీదీకాూర్డో ఉన్నా, ప్రతిపక్షర్డో ఉన్నా ధశ్క ఖీవిజ్యేతుఖిపై పెద్ద ప్రఖీజ్ కలిగిఖాఖిరు. జ్యుక్చఖి పూజ వీక్ష్పత, చీది ప్రజుంగా నిూంకుశ్కత్వంగా జూరి, ధర్హన్ని చీందీకాూర్డోక్చ న్పఖీ;జీడ్ కాక, చీంతిజుంగా ఆ నాజీకుణ్ణ కూడా దీతాళ్లర్డోక్చ న్పఖీ;ఉుఖింది. చీందుకు హిట్లర్, జుుఖళ్లలి జుంట్ప నాజీకుడ్; ఉదాహూణ.జూరు ధశ్కర్డో 'ఇండిజీూజీ ఇందిూఇందిూ ఇండిజీూ' జుంట్ప జ్యుక్చఖి పూజ చిజూకు వీజుజ్జైక్చ దారి=ఉి, ప్రజాఖ్యాజ్యు హక్కులాు కాలూఉింది. చీవి ధశ్కర్డో చీకట్ప రోజులుగా నిలిచాూు. చీంతిజుంగా చీదీ్ంరి దీర్ఘకీ ెజ్టం కలుగజ;ఉి, చీర్ఘ శ్కతాబ్దం చీుినా న్టప్కీ్ంరినిస్్ంటాడుతూన ఉంది. న్డు జుుర్డూ చ్డోంట్ప,;దా చీంతకంఖీ; ప్రజూదకూ్పూ పరిఖ్ఠితులు ధశ్కర్డో ఏర్పడుతున్నాూు. ఈ ఉందర్భంగా ఈ జ్యుక్చఖి పూజ ప్రజూదాన్ని గురించి ఆదీునిక ఖీూత నిర్మాతలు ఏజున్నాూ గుూఖి చఉుకోజుడం ఉందర్భోచితం. గణతంప్రత ఆమిర్భాజు ఉజుజీూ బి.ఆర్.చీంఖ;డ్కర్ 1949 ెజుంబర్ 25న రాజ్యాంగ ఉఖీకు ఉద్దశించి ప్రఉంగిఉూఖి, ఖీూత రాజకీజీ ఠ్ోచార్డో చీత్యంత్డోత్పూ హెచ్చరికర్డో కదాన్ని చ్ఛరు: 'జుుతర్డో ఖీక్చఖి ఆత్మప్రాక్షానిక్చ జుూర్గం కాజుచ్చు. క్రా రాజకీజీర్డో ఖీక్చఖ్డి;దా జ్యుక్చఖి పూజ కచ్చితంగా పతనానిక్చ, ఆ తూ్వాత నిూంకుశ్కత్వానిక్చ దారి=ఉే జుూర్గం.' జూరు ఆదీ్యాత్మిక ఉంప్రదాజీూల్డో ఖీక్చఖిక్చ పవిత్ప్రూ ఖ్ఠానుం ఉంది. క్రా రాజకీజీం్ూని చీంఖ;డ్కర్ ఉప్టం చ్ఛరు.ఉంప్రదాజీ శోూపర్డో ఉండ నిూంకుశ్కత్వం కంఖీ;, ప్రజాఖ్యాజ్యు ఉంఖ్కృతి న్పజుుదిగా క్షీణ్చించడం గురించ చీంఖ;డ్కర్ వీక్కుజుగా ఖీజీపడ్డారు. రాజ్యాంగాలాు శోూద్దీందించజుచ్చు, వీన్నికలు నిర్వహించజుచ్చు. క్రా గణతంప్రతాలు చీంతిజుంగా ప్రజల ఠ్ోచనా విదీూంపై ఆదీూపడి ఉంటాూు. కఠోఠ్పూ ప్రశ్నలాు చీడగడానిక్చ, చీదీకాూం'కేచోట కేంప్రదీకృతం కాజుడాన్ని చీుజుజూనించడానిక్చ, ధశ్కం పట్ల ఖీక్చఖిక్చ, నాజీకుడి పట్ల విధీజీతకు జుుదీ్య ఉన్న తడాు గురిఖించడానిక్చ ఉిద్ధంగా ఉన్న దీకూులపైన చీవి ఆదీూపడతాూు. దీనిక్చ పన్నెండళ్ల జుుందు చీంఖీ; 1937లో ధశ్కం'క్షపు మూడు దీలాు, జుుఖ్డోపు చీనిశ్చిత్పూ ఖ్వాతంప్రత్య పమీల జుుదీ్య ఊగిఖ్డాడుతున్న ఉజుజీర్డో, 'మాడూన్ రిజ్యూ' ప్రతిక్డో 'రాష్ట్రపతి' చీన ూరితికతో'క్యాఉం ప్రచురిత్పింది. చీంద్డో'క దజీూగుణం ఉన్న, ఉజుుర్పడ్డూ నిూంకుశ్క దీలకుడి క్చంద ధశ్కం కొంతకాలం పుూగమించిుప్పట్కీ, చీది కుంగిదీళతుంది, దాని జుల్ల ప్రజల విజుుక్చఖి రోజు ఆలఖ్యజుుజుతుంది' చీని ూశ్రు. ఆ్యాఉం చిజుూ 'చాణక్య' చీని ఉంతకం చఉి ఉంది. ఆ శోచుిత జజుహర్ల్ న్పహూ చీని చీప్పట్ప దీూకులకు త్పలిజీదు. ఆదీునిక చర్విత్డో చీత్యంత విచ్చిత్పూ ఆత్మపరిూలాుల్డో ఇది కట్ప.'క నాజీకుడి ఖ్వంత ప్రజాదూణ ధశ్కనిక్చ వీంత ప్రజూదకూ్పూ గుపఖింగా ూశ్రు. న్పహూ చీప్పట్పకే కోట్ల జుంది ప్రజలకు, ఖీూత ఆశ్కజీూలకు ప్ర=కగా, ఖ్వాతంప్రత్య కాంక్షకు నిల్పతుఖి శోూపంగా కనిపించాూు. ఆజీూపై ఉన్న చీబీజుూుం హద్దులు కూడా దాట్పంది. ఆ హద్దులు దాటడాన్ని ప్రజూదంగా పరిణమిఉుఖిందని ఆజీూ హెచ్చరించాూు. ఉజుూజం తూ ఆశ్కలాు, ఖీజీూలాు'క శోక్షకుడిగా ఖీవించ జ్యుక్చఖిపై ఉంచుతుంది. క్రా నాజీకులాు పూజించ జుఉుఖిజులుగా జుూర్చిుప్పుడు ప్రజాఖ్యాజ్యుం చీుదుగా జుప్వాత్ జుుుగడ ఖాగిఉుఖింది.'కే'క్క జ్యుక్చఖ్డో విజుుక్చఖినిస్్పతుక్కోజుడానిక్చ చీర్ంటుపడిు ప్రజలు, గణతంప్రత జీవితాన్ని నిలఖెఖ్ట్; చీర్ంట్లాు చీంఖీ; ఉంశ్కజీూత్మకత, చర్చ, ఖీగఖ్యాజ్యుం, ఖాద్యేతలాు క్డోప్తాూు. వీంత ప్రతిఖీజుంతుడ్నూ జ్యుకఖిునా ఉజుూజం పట్ల ఉన్న ఖాద్యేతలకు చీ=తుడు కాదు. న్పహూ, చీంఖ;డ్కర్ తజు ఖ్వంత రీత్డో ఖీూతధశ్కనిక్చ న్పూ్పడానిక్చ ప్రజీత్నించిు దీూం కూడా ఇద. జ్యుకుఖిల కంఖీ; జ్యుజుజ్ఞ; జుుఖ్యజుని, చీదీకాూం తూ కంఖీ; పెద్దద్నూ దానిక్చ జ్ఞాబుదారీగా ఉండాలంది గణతంప్రత ఖీజుం. ప్రజాఖ్యాజ్యాలకు జుూర్గదూతకులు కాలి, క్రారితో దీటు ఉద్విజుూతకులు కూడా తప్పనిఉరిగా కాలి.జ్యుక్చఖి పూజా ఉంఖ్కృత్డోని విజాదం ఏంటంఖీ;, చీది జూరు ఖ్వంత ఠ్ోచనా శ్కక్చఖిని ఇతూులకు కుదుజుఖెఖ్ట్ట చఉుఖింది. కేజులం'క జ్యుక్చఖిపై ఉన్న చీబీజూనాన్ని ధశ్కఖీక్చఖిగా దీూబడ్డా చఉుఖింది. చర్విత చీిండి కోట్ల జుంది ప్రజల ప్రశ్కజు ద్వారా కాకుండా, కేజులం చీఖాదీూణ కథానాజీకుల ద్వారాన నిర్మితజుుజుతుందని శోష్ట చీది జుూలిన్న ప్రద్దోఖీపెడుతుంది.'క గణతంప్రతం నిజ్పూ ప్రజుూణం చీది చీఖాదీూణ నాజీకులాు తజీూూచజీగలదా,;దా చీింది కాదు;్ంరిపై ఆదీూపడకుండా తూు తాు నిూంతూం పుూుద్ధరించుకోగలదా,;దా చీింద!జ్యుక్చఖి పూజ చీింక చీుిూ్ూలకు దారి=ఉుఖింది. రాజ్యాంగబద్ధ్పూ ఉ్వతంప్రత జ్యుజుఖ్డలు చీంఖీ; చట్టఉఖీలు, న్యాజీఖ్ఠానాలు, వీన్నికల ఉంఘుం జుంట్పవి నిర్వీ్ర్జ్పు, జ్యుకుఖిల నిర్ణజీూ; 'నా జుూఖీ; శ్కఉుం' చీింన విదీంగా జుూూతాూు. నాజీకుడి నిర్ణజీూలాు ప్రశ్నించ హక్కుూ ప్రజలు, చిజురిక్చ దీలకజుూ్గం కూడా క్డోప్తుంది. 'పరిూలాు' ఖ్ఠాుర్డో 'చీందీఖీక్చఖి' చరి ప్రజాఖ్యాజ్యు మూ్య్క్షణ ధ్వబ్బతింటుంది. జ్ఞాబుదారీతుం,;కుండాదీళతుంది. ప్రతి ఉజుుణ్యకూ'కే'క్క 'శోక్షకుడు' పరిజ్ఞ్ూం చూపుతాడన ప్రఖీజుర్డో ప్రజలు తజు దీకూ ఖాద్యేతలాు, విజుూతనాత్మక ఠ్ోచనూు జుదులుకుంటాూు. చీపరిమిత్పూ ప్రజాదూణ, ప్రశ్నించ్ద;ని చీదీకాూం కాల్పక్రుణా ప్రజాఖ్యాజ్యాన్ని ప్రత్యక్ష;దా మూ్క్ష నిూంకుశ్కత్వంగా జుూూుఖాఖిరు. చీంఖ;డ్కర్ హెచ్చరించిుట్లుగా, రాజకీజీర్డో ఖీక్చఖ్డి;దా జ్యుక్చఖి పూజ చీింది ప్రజాఖ్యాజ్యు పతనానిక్చ, నిూంకుశ్కత్వానిక్చ కచ్చిత్పూ జుూర్గం.జ్యుక్చఖి పూజ చీింది'క్కూర్జ్డోనోన్,;దా ప్రజల ప్రమ్జీంతోనో ఉ్వతంప్రతంగా పుట్టదు. నాజీకుడు,;దా చీతని చీదీకాూ జీం్వతాంగ్ర జ్యూపత్మకంగా చీతనినీ'క 'శోక్షకుడిగా', 'చీపరిమిత శ్కక్చఖిజుంతుడు'గా ప్రచాూం కల్పిఉుఖింది. నాజీకులు తజుూు తాజు ధ్డోంశ్కఉంఖీూతులుగా,;దా ప్రశ్నించ్ద;ని నాజీకులుగా చి్వ=కరించుకోజుడం ద్వారా తజు తప్పులాు,ఫ్ఫర్యాలాు కప్పిపుచ్చుకుంటాూు. ప్రశ్నించ దీకూులాు,;దా విజుూతకులాు 'ధశ్కద్రోహులు'గా జుప్వద ఖాఖిరు.ప్రజ్పూ పేదరికం, ఖీజీం, చీజీూంగ,;దా ఖాజుూజిక చీఖ్వదత్డో ఉన్న ప్రజలు'క చీద్భుత శ్కక్చఖి కోఉం వీదుూచూడటం ఉహజం. చీుిత, ఆ చీజుూజీకత్వాన్ని,;దా చీఖ్వదతు తజు జ్యుక్చఖిగత చీదీకాూ దాపనిక్చ్ండుకోజుడం నాజీకుడి ప్రజ్పూ న్పతిక ఫ్ఫల్యం. ధశ్కర్డోని న్టప నిశ్కతబ్ద వీజుజ్జై కాలర్డో ఈ విఔజీూలు చీత్యంత ప్రదీదీ్యం కలిగి ఉన్నాూు. ప్రజాఖ్యాజ్యు పరిూక్షకులుగా ప్రజ్ఞ;

## విజయవాడ ఆయుర్వేద కళాశాలలో ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

### ధన్వంతరి హోమం నిర్వహణ

### సిసిఆర్ఎసి స్పార్క్ స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ

### ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డులు




**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 23, నంది పత్రిక** 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ డా.ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మరియు ఆయుర్వేద వైద్య విధాన అభివృద్ధిని ఆకాంక్షిస్తూ శ్రీ ధన్వంతరి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ శాఖ డైరెక్టర్ గోపాలకృష్ణ రౌణంకి, అదనపు డైరెక్టర్ డా.పి.సాయి సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ జె.ధనుంజయరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిసిఆర్ఎసి స్పార్క్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన యూజి విద్యార్థులు, పిజి స్కాలర్లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. అలాగే జాతీయ ఆయుర్వేద దినోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలు, కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, బహుమతులు అందజేశారు.ఈ వేడుకలు ఆయుర్వేద విద్య, పరిశోధన, వైద్య సేవలు మరియు ప్రజల్లో ఆయుర్వేదంపై అవగాహన పెంపొందించడంలో డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమాన్ని డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.బుల్లయ్య, డా. ఏ.ఎల్. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పిజి స్కాలర్లు, ఇంటర్న్‌లు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రహ్ వీర్ పథకము పై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ వేట్రిసెల్వి

**ఏలూరు బ్యూరో చీఫ్, సెప్టెంబర్, 23 నంది పత్రిక** : 'రహ్ వీర్' పథకంపై ప్రజలలో విస్తృత అవగాహన కలిగించి రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను తక్షణ వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో రహదారి భద్రతపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ప్రాణాలను మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాలు నిలబెట్టవచ్చని, ఆ సమయంలో బాధితుడిని ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి చేర్చి కాపాడే వారిని 'రహ్–వీర్' పథకం కింద రూ. 25,000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాన్ని అందిస్తామన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూసి, ప్రాణనష్టాన్ని తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహ్ వీర్' పథకంపై ప్రజలలో విస్తృత అవగాహన కలిగించి ప్రాణ నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే 25 బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, వాటిలో 23 జాతీయ రహదారిపై, 2 ఆర్ అండ్ బి రోగులు ఉన్నాయన్నారు. ప్రమాదాలు ఎక్కువగా సంభవించే 25 బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక రూపొందించి, అమలుచేయాలన్నారు. అతివేగం, నియమాలు పాటించని కారణంగా , హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని కారణంగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు రహదారి భద్రతా నియమాలపై ముఖ్యంగా హెల్మెట్ ధారణ కారణంగా ప్రమాద సమయాలలో ప్రాణాలు కాపాడుకునే విధానంపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏలూరు నగరంలో ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయని, వాటిని నియంత్రించాలన్నారు. వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు పెద్ద కాంతులు వెదజల్లే లైట్లు ఏర్పాటుచేయడం నిబంధనలకు విరుద్ధమని, అటువంటి వాహనదారులపై కేసులు నమోదు చేయడంతోపాటు, అటువంటి లైట్లు అమ్మే దుకాణాలపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆటోలలో సామర్థ్యానికి మించి పాఠశాల పిల్లలతో ఆటోలు జాతీయ రహదారిపై వెళ్లే వాటిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ కరీం , రవాణాశాఖాధికారి శేఖర్, డిపిఓ మల్లికార్జునరావు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, డిఎంహెచ్ఓ డా. శోభ , ఆర్ అండ్ బి ఎస్ఈ విజయరత్నం, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ షబ్నమ్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, ఐసిడిఎస్ పీడీ శారద, డిఎస్పి శ్రావణ్ కుమార్, ఈగిల్ టీమ్ ఇంచార్చి బి.ఉదయ భాస్కర్, జాతీయ రహదారి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com